www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
04 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:327

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



VASAVI SAROVAR
KUKATPALLY - HITEC CITY
TS RERA NO. P02200006766




VASAVI GROUP
You dream. We deliver.

THE EPITOME OF
# LUSH & LUXE

VASAVI SAROVAR
KUKATPALLY - HITEC CITY
TS RERA NO. P02200006766




## CLUB VASAVI
**96,660** Sqft.
**3 Clubhouses**


### CELEBRATIONS
- Business Lounge
- Party Lawn
- Multipurpose Halls
- Swimming Pool


### GAMES & FITNESS
- Gym
- Meditation & Yoga
- Indoor Games
- Shuttle Court

### LIFESTYLE
- Super Market
- Clinic & Pharmacy
- Spa & Salon
- Creche


100+ WORLD CLASS AMENITIES



RECEPTION


GYM



KIDS PLAY AREA


THEATRE


YOGA & MEDIATION HALL


SWIMMING POOL

## LOCATION MAP
MAP NOT TO BE SCALED




## LOCATION HIGHLIGHTS

**3 MIN.**
- Moosapet Metro Station
- Asian Cinema
- D-Mart
- Vishal Mega Mart
- Restaurant & Bar

**5 MIN.**
- Jubilee Hills
- Sarath City Mall
- Nexus Mall – Lulu Mall
- JNTU – Omini Hospital
- Ankura Hospital

**10 MIN.**
- Novotel – Shilparamam
- KIMS – Hitex
- Cyber Tower
- Yashoda Hospital
- Hitech MMTS Station

## VASAVI GROUP dives into Hyderabad's environmental growth with ADOPTION LAKES



SRI YERRAM VIJAY KUMAR
Chairman & MD, Vasavi Group
and SRI RAJEEV KUMAR AGARWAL
Vice Chairman, Vasavi Group
Receiving a copy of the MOU signed for
DEVELOPMENT OF LAKES UNDER CSR IN HYDERABAD
From SRI K. T. RAMA RAO
Hon'ble Minister for Municipal Administration & Urban Development, Telangana State

KOMATI KUNTA CHERUVU
Bachupally | CHINNA MAISAMMA CHERUVU
Kukatpally | MUNDI KUNTA
Hitec City


+91 90191 00099 | www.thevasavigroup.com |

SALES OFFICE : VASAVI GROUP, 1st Floor, North End, Opp. Park Hyatt, Road No. 2, Banjara Hills, Hyderabad


SCAN TO DOWNLOAD BROCHURE


**Disclaimer:** This advertisement does not constitute an offer and / or acceptance and / or contract and / or agreement and / or transaction and/or any intention thereof and / or a disclosure under any statute of any nature whatsoever. The pictorial/other representation herein, the layout, number of buildings / towers / wings / structures, facilities and amenities are merely creative imagination and an Architect's impression and are only indicative. Actual product may vary / differ from what is indicated herein. The photograph contained herein may be stock/standard photography used for the purpose and have been taken at a location other than the project site and are used to indicate a conceptual lifestyle. **All norms, requirements pertaining to the environment, Fire Services, GHMC Rules and Regulations have been adhered to while designing the property.**

www.vishalabharati.com
epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
04 సెప్టెంబర్ 2023
సంపుటి:1 సంచిక:327

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## ఒకేదేశం ఒకే విద్య తీసుకురాగలరా?

- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్

4 లో



## రైల్వే విస్తరణకు, భూసేకరణకు..

# రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తలే

### కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపణ

**తెలంగాణకు మంజూరైన కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రకటన**

**నిధులు కూడా శాంక్షన్ అయ్యాయని వెల్లడి**

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో రైల్వే విస్తరణ ప్రాజెక్టులకు, భూసేకరణకు తెలంగాణ ప్రభుత్వం సహకరించడంలేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు , కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణ మధ్య కొత్త రైల్వే ప్రాజెక్టులను ప్రకటించిన నేపథ్యంలో కిషన్‌రెడ్డి ప్రాజెక్టుల వివరాలను ఆదివారం మీడియా సమావేశంలో వెల్లడించారు.

తెలంగాణకు సంబంధించిన ఎఫ్ ఎల్ ఎస్ మంజూరైన ప్రాజెక్టుల్లో.. మొదటిది దశాబ్ధాలుగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల ప్రజల ఆకాంక్షలను పూర్తిచేయనుంది. ఆదిలాబాద్, ఇచ్చోడ, నేరడిగొండ, నిర్మల్, బాల్కొండ, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, నిజాంపేట్, సంగారెడ్డి మీదుగా పటాన్‌చెరు వరకు ఈ రైలు మార్గం ఉంటుంది. ఉత్తర తెలంగాణను ఇటు హైదరాబాద్‌తోనూ, ముంబై తోనూ, అటు నాగ్‌పూర్ మీదుగా దేశరాజధాని ఢిల్లీతో ఈ మార్గం అనుసంధానం చేస్తుంది. ఇది ఈ రెండు పాత

..మిగతా |4| లో

### రెండో మెగా ప్రాజెక్టు ..

**దక్షిణ తెలంగాణ ప్రాంతాన్ని అనుసంధానం చేస్తుంది. పాత వరంగల్ జిల్లా, ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నుంచి.. కూసుమంచి, పాలేరు, మోతే, సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి మీదుగా గద్వాల్‌కు ఈ ప్రాజెక్టు అనుసంధానం అవుతుంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని ముఖ్యమైన ప్రాంతాలన్నీ ఈ కొత్త రైల్వే లైను ప్రాజెక్టు ద్వారా అనుసంధానం అవుతాయి. రైతుల మేలు కోసం కాటన్ ఎగుమతికి, బియ్యం రవాణాకు, గ్రానైట్ తరలింపునకు.. ఈ లైన్ ఎంతగానో ఉపయోగపడుతుంది. సింగరేణి కాలరీస్ నుంచి కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలను కలపడం ద్వారా వాణిజ్య అవసరాలకు కూడా ఈ రైల్వే లైన్ చాలా బాగా ఉపయోగ పడుతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు: 296 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.5,330 కోట్లు.**



# జమిలి ఎన్నికలు యమ డేంజర్

- అధ్యక్ష తరహా పెత్తనానికి కుట్ర
- 'దక్షిణాది' నష్టపోయే అవకాశం
- సర్వేలు కాంగ్రెస్ కు అనుకూలం
- అందుకే బీజేపీ డ్రామాలు
- కాంగ్రెస్‌వ్యతిరేకమని స్పష్టం
- కేసీఆర్ వైఖరి చెప్పాలని సవాల్
- పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఫైర్



**"జమిలి ఎన్నికలు ఎంతో డేంజర్ అని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై పెత్తనం చెలాయించేందుకే బీజేపీ ఈ తరహా ఎత్తుగడలు వేస్తోందని ఫైర్ అయ్యారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జమిలి ఎన్నికలు కోసం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందుకోసం మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో జమిలి ఎన్నికల పరిశీలనపై కమిటీని సైతం ఏర్పాటు చేశారు. అయితే జమిలి ఎన్నికలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని, దీనికి తాము పూర్తి వ్యతిరేకం అన్నారు. అధ్యక్ష తరహా ఎన్నికల కోసమే జమిలి విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం తెర మీదకి తెచ్చిందని ఆరోపించారు.**

**విశాలభారతి, హైదరాబాద్:**

**బీజేపీని జనం నమ్మరు**

రాష్ట్రాల హక్కులను కాలరాయడానికే జమిలి ఎన్నికలను బీజేపీ సర్కార్ తెస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేంద్రం వల్ల గత కొన్నిరోజులుగా ఎటు చూసినా జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది. కానీ అన్ని రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. బీజేపీ వాళ్ల మాయలో ప్రజలు పడే పరిస్థితి లేదని, అందుకు కర్ణాటక ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. కర్ణాటకలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రులు గల్లీ గల్లీ తిరిగినా ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారని గుర్తుచేశారు. నెల రోజులపాటు బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కర్ణాటకను చుట్టేసినా కాంగ్రెస్ కు అనుకూల ఫలితాలు రావడం నిజం కాదా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన మణిపూర్ అంశంపై మాత్రం ప్రధాని మోదీ పార్లమెంట్ లో నోరు విప్పలేదు, కానీ జమిలి ఎన్నికలు అంటూ రాష్ట్రాల్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

త్వరలో 5 రాష్ట్రాల ఎన్నికలు జరగనున్నాయి. కొన్ని రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. కానీ ఆ 5 రాష్ట్రాల ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని పలు సర్వేలలో తేలిందన్నారు రేవంత్ రెడ్డి. అత్యధికంగా కాంగ్రెస్‌కు 38 శాతం ఓట్లు వస్తున్నాయని, బీజేపీ 31 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం.. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుతో జమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చిందని ఆరోపించారు. 'ఇండియా' కూటమి జమిలి ఎన్నికలకు పూర్తి వ్యతిరేకం అని స్పష్టం చేశారు.

జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తూ జమిలి ఎన్నికల కమిటీ సభ్యుడిగా అధీర్ రంజన్ వైదొలగడం తెలిసిందే. బీజేపీ, బీఆర్ఎస్ ఒకగూటి పక్షులను.. అందుకే గూలాబీ పార్టీ జమిలిని స్వాగతించే అవకాశం ఉందన్నారు. గతంలో 2018లో జమిలి ఎన్నికలకు సీఎం కేసీఆర్ సమ్మతి తెలుపుతూ లేఖ రాశారని గుర్తుచేశారు. కానీ ఇలాంటి ఎన్నికలతో రాష్ట్రాల అధికారాన్ని హరించి వేస్తాయని, కేంద్రం చేతుల్లోకి అధికారం వెళ్తుందని కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ సర్కార్ తీరు గమనిస్తే అధ్యక్ష తరహా ఎన్నికల కోసమే జమిలిని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ఇలాంటి ఎన్నికలు ప్రజాస్వామ్యానికే ప్రమాదమని, రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం కాలరాసే అవకాశం అధికంగా ఉంటుందన్నారు రేవంత్.

**బోయలకు ఇచ్చిన మాట తప్పిన కేసీఆర్**


బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తానని కేసీఆర్ మాట తప్పారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శించారు. ఆదివారం గాంధీభవన్‌లో రేవంత్ రెడ్డిని కలిసి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన వాల్మీకి బోయలు తమను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వారినుద్దేశించి ప్రసంగించారు. ఆనాడు నడిగడ్డలో పాదయాత్ర చేస్తే... బోయలు కేసీఆర్ కు అండగా నిలబడ్డారన్నారు. 2009లో మహబూబ్ నగర్ కు వలస వచ్చిన కేసీఆర్ ను పాలమూరు బిడ్డలు గెలిపించారు. కానీ 2014లో కేసీఆర్ బోయ భీముడిని ఎమ్మెల్సీ చేస్తానని మాట ఇచ్చి తప్పారని విమర్శించారు. పదేళ్లు అయినా కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు

..మిగతా |4| లో



## నేడు ఇందిరాపార్క్ వద్ద టీడీపీ ధర్నా

4 లో



## బీజేపీ ఎమ్మెల్యే ఈటల కాన్వాయ్‌లో ప్రమాదం

**విశాల భారతి, స్టేట్ బ్యూరో:**

బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు ప్రమాదం తప్పింది. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితపూర్ వద్ద ఈటల కాన్వాయ్‌కు స్వల్ప ప్రమాదం జరిగింది. రాజేందర్‌ప్రయాణిస్తున్న వెహికల్‌కు గొర్రెల గుంపు ఎదురు రావడంతో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేశాడు. వెనుక వచ్చే ఎస్కార్ట్ వెహికల్‌రాజేందర్‌వెహికల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఈటల రాజేందర్‌కు ప్రమాదం తప్పింది. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మరో వాహనంలో ఈటల రాజేందర్ హైదరాబాద్ నగరానికి బయల్దేరారు.

## అప్పుడు బీజేపీపై ఆరోపణలు చేశారు

## ఇప్పుడేమో వత్తాసు పలుకుతున్నరు..


- కేసీఆర్ ఫ్యామిలీపై సీపీఐ నారాయణ తీవ్ర వ్యాఖ్యలు

**హైదరాబాద్, విశాల భారతి:**

సీఎం కేసీఆర్ కుటుంబంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబం ఒకప్పుడు బీజేపీపై ఆరోపణలు చేసిందని.. ఇప్పుడేమో ఆ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. లిక్కర్ కేసులో కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేస్తారనే బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎంపై ఐటీ, ఈడీ దాడులు చేస్తే.. కోట్లాది రూపాయలు బయటపడతాయని అన్నారు. ఎంఐఎం దేశవ్యాప్తంగా బీజేపీకి అనుకూలంగా ఉంది కాబట్టి వారిపై దాడులు చెయ్యరని ఆరోపించారు. ఈ క్రమంలోనే ఏపీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన



..మిగతా |4| లో



## సింగరేణి ప్రాంతంలో గులాబీ జెండా ఎగరాలి

- ప్రైవేటీకరణ కుట్రల నుంచి సీఎం కేసీఆర్ తప్పించారు
- తీవ్రంగా వ్యతిరేకించి సంస్థను కాపాడారు
- ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేసిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది

**హైదరాబాద్, విశాలభారతి:**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతాల్లో గులాబీ జెండా ఎగరాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆకాంక్షించారు. సింగరేణి ప్రాంతంలో ఉన్న అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించిన సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలంటూ సింగరేణి సంస్థకు చెందిన పాఠశాలల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఆదివారం హైదరాబాద్‌కు వచ్చి ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా

..మిగతా |4| లో

## రాగల 48 గంటల్లో అల్పపీడనం..

### 3 రోజులు ఆరెంజ్ హెచ్చరికలు జారీ... హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

రాష్ట్రంలో రాగల 3 రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రాబోయే 48 గంటల్లో వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మూడు రోజులు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. ఉమ్మడి

..మిగతా |4| లో



## ఇది నాకు మూడో పునర్జన్మ

**కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి**

ఆంధ్రప్రదేశ్, విశాలభారతి : తీవ్ర జ్వరం, మైల్డ్ స్ట్రోక్‌తో ఆగస్టు 30వ తేదీ ఉదయం అపోలో స్పెషాలిటీ ఆసుపత్రిలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి కోలుకున్నారు. దీంతో ఆదివారం సాయంత్రం ఆయన డిశ్చార్చ్ అయ్యారు. ఇది తనకు మూడో పునర్జన్మ అని, తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన వైద్యుల బృందానికి కృతజ్ఞతలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ''ఒక వ్యక్తికి ఒక జన్మ ఉంటుంది. 64 ఏళ్ల వయస్సులో నాకు ఇది మూడో

..మిగతా |4 లో



## రైల్వే విస్తరణకు, భూసేకరణకు..
# రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తలే

**మొదటిపేజీ తరువాయి**

జిల్లాల చిరకాల కోరిక. ఉత్తర తెలంగాణలో లైఫ్ లైన్ గా ఈ ప్రాజెక్ట్ మారుతుందని చెప్పొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థికాభివృద్ధితో పాటుగా వ్యవసాయ ఉత్పత్తులను రైతులు మార్కెట్ కు తరలించేందుకు వీలవుతుంది. ఈ ప్రాజెక్టు మొత్తం పొడవు: 317 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ. 5,706 కోట్లు.

**మూడో ప్రాజెక్టు కాచిగూడ నుంచి జగ్గయ్యపేట వరకు..**

చిట్యాల, నకిరేకల్, మునుగోడు, సూర్యాపేట, జగ్గయ్యపేట నియోజకర్గాలను ఈ ప్రాజెక్టు అనుసంధానం చేస్తుంది. 65వ నెంబరు జాతీయ రహదారికి (విజయవాడకు వెళ్లే) సమాంతరంగా ఈ ప్రాజెక్టు ఉంటుంది. అంతేకాదు.. తెలంగాణ రాజధాని హైదరాబాద్, ఏపీ రాజధాని అమరావతిలను కలిపే అతి తక్కువ దూరం కలిగిన రైల్వే మార్గం ఇది కాబోతున్నది. ఈ ప్రాంతంలో ప్రజా రవాణాకు, వాణిజ్య అవసరాలకు ముఖ్యంగా.. సిమెంట్ ప్లాంట్లకు కొత్త లైన్ ద్వారా చాలా లబ్ధి జరుగుతుంది. ఈ ప్రాజెక్టు పొడవు: 228 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.4,104 కోట్లు.

**నాలుగోది కరీంనగర్ – హసన్‌పర్తి లైన్..**

మానకొండూరు, హుజూరాబాద్ లను నేరుగా హైదరాబాద్ తో కలుపుతుంది. గ్రానైట్ ఉత్పత్తులను నేరుగా కాకినాడ ఓడరేవుకు పంపేందకు ఈ రూట్ చాలాకీలకం కానుంది. ఈ ప్రాజెక్టు పొడవు: 62 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.1,116 కోట్లు.

**ఐదో ప్రాజెక్టు**

**భూపాలపల్లి – కాజీపేట కొత్త లైన్..**

గిరిజన జిల్లాగా పేరొందిన ఆస్పిరేషనల్ జిల్లా అయిన.. భూపాలపల్లి, జగదల్ పేట, మ్రిపల్లి ని మెయిన్ ట్రంక్ తో అనుసంధానం చేస్తుంది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సమ్మక్క, సారలమ్మ కు వేళ్లే భక్తులకు ఈ మార్గం ఎంతో ఉపయోగ పడుతుంది. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి బొగ్గును పవర్ ప్లాంట్లకు తరలించేందుకు, లేటరైట్, డోలమైట్, నల్లగ్రానైట్, సున్నపురాయి తదితర సహజ వనరులను బహిరంగ మార్కెట్ కు తీసుకెళ్లేందుకు కూడా ఈ మార్గంలో ఇది చాలా కీలకమైన ప్రాజెక్టు. ప్రాజెక్టు పొడవు: 64 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.1152 కోట్లు.

**వికారాబాద్ – కృష్ణ మధ్య కొత్త లైన్..**

ఇది తెలంగాణలోని వెనుకబడిన ప్రాంతాలైన పరిగి, కొడంగల్, హుస్నాబాద్, దౌల్తాబాద్, మక్తల్, నారాయణ్ పేట వంటి ప్రాంతాలను కలుపుతుంది. వికారాబాద్, తాండూరు ప్రాంతం నుంచి ప్రజారవాణాకు మరియు సిమెంట్ క్లస్టర్ కోసం సరుకు రవాణాకు ఎంతో ఉపయోగపడుతుంది. హుబ్లీ, కొల్హాపూర్ (మహాలక్ష్మి ఆలయం), గోవా వెళ్లేందుకు సులభమైన మార్గం. ఈ ప్రాజెక్టు పొడవు: 122 కి.మీ. అంచనా వ్యయం సుమారు: రూ.2196 కోట్లు.

**అతి ముఖ్యమైన ప్రాజెక్టు.. ఔటర్ రింగ్ రైల్ ప్రాజెక్టు (ఓఆర్ఆర్)**

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఇదొక గేమ్ చేంజర్ ప్రతిపాదిత రీజనల్ రింగ్ రోడ్డు (RRR) చుట్టూ ఏర్పాటుచేయనున్న రైల్ ప్రాజెక్టు ఇది. వికారాబాద్, మెదక్, సిద్ధిపేట, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల మీదుగా 40% తెలంగాణ ప్రాంతంలో విస్తరించే ఈ ప్రాజెక్టు.. ద్వారా వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, అక్కన్నపేట, సిద్దిపేట, గజ్వేల్, యాదాద్రి, భువనగిరి, రామన్నపేట, చిట్యాల, నారాయణపూర్, షాద్‌నగర్, షాబాద్ వంటి ముఖ్యమైన పట్టణాలు అనుసంధానం చేస్తూ.. ఈ ప్రాజెక్టు నిర్మాణం ప్రతిష్టాత్మకంగా చేపట్టబడుతోంది. రీజనల్ రింగ్ రోడ్డులో అభివృద్ధి చెందే అవకాశం ఉన్న కొత్త శాటిలైట్ టౌన్‌షిప్‌లు, వాణిజ్య ప్రాంతాలు, ఐటీ జోన్లు, పారిశ్రామిక జోన్‌లకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. ఈ ప్రాజెక్టు పొడవు: 564 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.12,408 కోట్లు.

**ఎంఎంటీఎస్ – ఫేజ్ 2**

ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి వరకు కొనసాగింపు. యాదాద్రిని ఎంఎంటీఎస్ తో అనుసంధానం చేయాలని కేంద్ర ప్రభుత్వం చాలా కాలంగా ఆలోచిస్తోంది. కానీ దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కనీస సహకారం అందడం లేదు. దీంతో ఈసారి.. వీటన్నింటినీ పక్కనపెట్టి వందశాతం కేంద్ర ప్రభుత్వమే అన్నీ ఖర్చులు భరిస్తూ ఈ మార్గాన్ని పూర్తిచేయాలని నిశ్చయించింది. దీంతోపాటుగా ఘట్ కేసర్ నుంచి వంగపల్లి వరకు ఫోర్ లైన్ పనులు కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా జరగనున్నాయి. ఈ మార్గంలో పెరుగుతున్న రాజధానికి ప్రయాణీకుల రద్దీని తట్టుకోవడంతోపాటు యాదాద్రికి వెళ్లే భక్తులకు ఈ మార్గం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ మార్గం పొడవు: 40 కి.మీ, అంచనా వ్యయం సుమారుగా.. రూ.980 కోట్లు.

కీలకమైన ప్రాజెక్టు మణుగూరు రామగుండం లైన్. భూపాలపల్లి ప్రాంతంలోని సింగరేణి గనులను.. ఛత్తీస్‌గఢ్, ఒడిశాలోని గనులతో అనుసంధానం చేసే రైల్వే లైన్ ఇది. దీంతోపాటుగా ఇటీవలే యునెస్కో వారసత్వ గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి అనుసంధానమయ్యే ఈ లైన్.. సందర్శకులు/పర్యాటకుల కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గిరిజన ప్రాంతాలను ఢిల్లీకి అనుసంధానం చేస్తుంది. లైన్ పొడవు: 200 కి.మీ, సుమారు ఖర్చు: రూ.3,600 కోట్లు.

డోర్నకల్ - మిర్యాలగూడ మధ్య కొత్త లైన్. ఈ కొత్త లైన్ నేలకొండపల్లి, కోదాడ, హుజూర్‌నగర్ వంటి ముఖ్యమైన పట్టణాలను కలుపుతుంది. దీంతోపాటుగా ఆయా ప్రాంతాల ప్రజలకు హైదరాబాద్, విజయవాడ, చెన్నై, ఢిల్లీలకు కనెక్టివిటీ పెరుగుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పరిసర ప్రాంతాల పారాబాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు ఈ రైల్వే లైన్ కీలకం కానుంది. పొడవు: 120 కి.మీ. సుమారు ఖర్చు: రూ.2,160 కోట్లు.

**భద్రాచలం (పాండురంగాపురం) – మల్కన్‌గిరి (జునాగడ్) న్యూ లైన్..**

శ్రీరామచంద్రుడు కొలువైన ఆధ్యాత్మిక కేంద్రం, దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలం పట్టణానికి ఇంతవరకు నేరుగా రైల్ కనెక్టివిటీ లేదు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆ చిరకాల ఆకాంక్ష కూడా నెరవేరనుంది. హైదరాబాద్, ఢిల్లీ - చెన్నై ప్రధాన రైల్వే లైన్ కు ఈ ప్రాజెక్టు కనెక్ట్ అవుతుంది. దీంతోపాటుగా ఒడిశా, తెలంగాణలోని గనులకు.. కాకినాడ పోర్ట్ తో అనుసంధానం చేస్తుంది. పొడవు: 186 కి.మీ, అంచనా వ్యయం సుమారు: రూ.3,592 కోట్లు.

**తాండూరు సిమెంట్ క్లస్టర్ – జహీరాబాద్ న్యూ లైన్**

ఈ లైను కారణంగా తాండూరు, వికారాబాద్, జహీరాబాద్ మధ్య 65 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు వల్ల.. సికింద్రాబాద్, వాడి మధ్యలో.. సిమెంట్ క్లస్టర్ నుంచి సరుకును పుణే, ముంబై లకు తరలించేందుకు మార్గం సుగమం అవుతుంది. దీని ద్వారా.. వికారాబాద్, తాండూరు సెక్టార్‌లో ప్రస్తుతమున్న 12 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి సమీప భవిష్యత్తులో 25 మిలియన్ టన్నులకు చేరుకునేందుకు వీలుపడుతుంది. 75 కి.మీ లైన్ పొడవుతో అంచనా వ్యయం సుమారు రూ. 1,350 కోట్లు. దీంతోపాటుగా ఆదిలాబాద్, మహారాష్ట్రలోని గడ్‌చందూర్ ప్రాంత్రం అనుసంధానత కారణంగా.. ఆదిలాబాద్ పరిసర ప్రాంతమైన గడ్‌చందూర్ ప్రాంతంలోని బొగ్గును పర్లి, హోటగీ, కూడగి పవర్ ప్లాంట్ లను తరలించేందుకు వీలవుతుంది. 71 కి.మీల ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు: రూ.1,278 కోట్లు. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని గనులను, పారిశ్రామిక ప్రాంతాలను అనుసంధానించే 180 కిలోమీటర్ల కొత్తగూడెం - హుట్గి - కిరండోల్ కొత్త లైన్ కోసం.. రూ. 3,240 కోట్లను కేంద్రం వెచ్చించనుంది. ఉత్తర తెలంగాణ, మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలైన పంఢరిపూర్, పర్లిలకు అనుసంధానించే బోధన్ - లాతూర్ మధ్య కొత్త లైన్ కోసం (135 కిలోమీటర్లు) రూ. 2,430 కోట్లతో అంచనాలను సిద్ధం చేస్తోంది రైల్వే శాఖ. ఈ మెగా ప్రాజెక్టులన్నింటికీ.. ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్ఎల్ఎస్) చేయడానికి భారత ప్రధాని అంగీకరించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ ఎఫ్ఎల్ఎస్‌కు రైల్వే శాఖ నిధులు కూడా మంజూరు చేసింది.

డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ (4 లైన్లు) ప్రాజెక్టులను మినహాయిస్తే.. కొత్తగా వచ్చిన రైల్వే లైన్ల కారణంగా.. తెలంగాణలో ఇంతవరకు రైల్వే కనెక్టివిటీ లేని నియోజకవర్గాలు, ప్రధాన పట్టణాలు.. ఒక్క మాటలో చెప్పాలంటే.. దాదాపు లక్ష జనాభా దాటిన పట్టణాలు, నగరాలతో ఈ కొత్త ప్రాజెక్టుల ద్వారా అనుసంధానం కానున్నాయి. ఇది కచ్చితంగా తెలంగాణలో అభివృద్ధికి కొత్త బాటలు వేయనుంది. కనెక్టివిటీ పెరగనున్న నియోజకవర్గాలు ఆదిలాబాద్, బోథ్, నిర్మల్, ఆర్మూర్, బోధన్, బాన్సువాడ, సంగారెడ్డి, పటాన్‌చెరు, కోరుట్ల, జగిత్యాల్, కరీంనగర్, రామగుండంతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాలకు రైలు అనుసంధాన పెరగనుంది.

### డబ్లింగ్ లైన్ ప్రాజెక్టులు..

- 715 కోట్లతో డోర్నకల్ – భద్రాచలం రోడ్
- 1,157 కోట్లతో మోటుమారి – విష్ణుపురం
- 2,314 కోట్లతో నిజామాబాద్ – పెద్దపల్లి
- 3,484 కోట్లతో వికారాబాద్ – పర్లి వైద్యనాథ్
- 273 కోట్లతో మౌలాలీ – సనత్ నగర్ మధ్య
- 2,379 కోట్లతో.. ముద్-ఖేడ్ – ఆదిలాబాద్ – పిపంల్ కుట్ట మధ్య డబ్లింగ్ లైన్ల నిర్మాణం కానుంది

### ట్రిప్లింగ్ లైన్లు..

- 1,352 కోట్లతో డోర్నకల్ – మణుగూరు వయా కొత్తగూడెం
- 1,118 కోట్లతో సికింద్రాబాద్ – కాజీపేట
- 2,379 కోట్లతో సికింద్రాబాద్ – వాడి ట్రిప్లింగ్ లైన్లు రానున్నాయి.

### క్వాడ్రప్లింగ్ లైన్లు..

- 1,560 కోట్లతో కాజీపేట – సికింద్రాబాద్
- 3,042 కోట్లతో కాజీపేట – బల్లార్షా
- 2,860 కోట్లతో కాజీపేట – విజయవాడ
- 2,522 కోట్లతో సికింద్రాబాద్ – వాడి మధ్య క్వాడ్రప్లింగ్ లైన్ల నిర్మాణం జరగనుంది.

## జమిలి ఎన్నికలు
# యమ డేంజర్



.గద్వాల, అలంపూర్ నిర్వాసితులను ఆదుకోలేదని కేసీఆర్ రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. వాల్మీకి బోయల శక్తి గద్వాల సంస్థనాన్ని నిలబెట్టిందన్నారు. ఆనాడు బంగాళాలు బద్దలు కొట్టి.... గట్టు భీమున్నీ ఎమ్మెల్యే చేసి మీ పౌరుషాన్ని చూపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో వాల్మీకి బోయల అండ లేకుండా ఎవరూ గెలవలేరన్నారు. మా బోయ సోదరులు అండగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఉంటేనే 14 లో కనీసం 12 గెలిస్తామన్నారు.బంగాళాలను బద్దలు కొట్టాలంటే మరోసారి బోయలకు అవకాశం ఇవ్వాల్నారు. పెద్దల అనుమతితో అవకాశం ఉంటే ఎమ్మెల్యే ఇస్తాం లేకపోతే ఎమ్మెల్సీ ఇచ్చే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తుందన్నారు రేవంత్ రెడ్డి. అధిష్టానానికి మీ మనసులో మాట చెప్పి అమలు జరిగేలా చూస్తామన్నారు. గద్వాలలో బంగాళా రాజకీయాలకు స్వస్తి చెప్పాలి..ప్రతీ బోయ బిడ్డ కదలాలి... ఉమ్మడి పాలమూరు జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలి అని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్‌లో చేరిన కొడంగల్‌నియోజకవర్గ నాయకులు**

కొడంగల్ నియోజకవర్గం బొమ్రాస్ పేట్ మండలానికి చెందిన పలువురు నాయకులు ఆదివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రేవంత్ రెడ్డి. అటు గాంధీభవన్ లోనూ ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం, కడెం,ఉట్నూర్, ఇంద్రవెల్లికి చెందిన ఎంపిటిసిలు, మచ్చ పోసవ్వ,శంకరయ్య, కనక మోహన్, సర్పంచ్ లు పెందుర్ లింగు, కొడప భీమ్రావు, వెట్టి గంగ జక్కు, కనక వామన్, కనక రాము, తదితరులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.

# ఒకేదేశం ఒకే విద్య తీసుకురాగలరా

**- ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్**



**విశాలభారతి, నేషనల్ బ్యూరో:** ఒక దేశం ఒకే ఎన్నిక పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. కేంద్రం కొత్త జిమ్మిక్‌తో ముందుకు వచ్చిందని, ఒక ఎన్నికైనా, పది ఎన్నికలైనా, పన్నెండు ఎన్నికలైనా ఒకటేనని అన్నారు. ఇండియాకు.. ఒక దేశం, ఒకే విద్య అవసరమని అన్నారు. ఎన్నికలు ఎన్నయినా ఫరవాలేదు, ఒక దేశంఒకే విద్య అవసరం..! కేంద్ర ప్రభుత్వం ''ఒక దేశం ఒకే ఎన్నిక'' దిశగా పావులు కదుపుతుండటంపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంటూ కేంద్రం కొత్త జిమ్మిక్‌తో ముందుకు వచ్చిందని, ఒక ఎన్నికైనా, పది ఎన్నికలైనా, పన్నెండు ఎన్నికలైనా ఒకటేనని అన్నారు. ఇండియాకు ''ఒక దేశం, ఒకే విద్య'' అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ సమానస్థాయి విద్య అందాలన్నారు. 'ఒక దేశం..ఒకే ఎన్నిక' అవసరం ఎంతమాత్రం లేదని, ఒక ఎన్నికైనా 1000 ఎన్నికలైనా ఒక్కటేనని ఆయన స్పష్టం చేశారు. హర్యానాలోని భివానీలో ఆదివారంనాడు జరిగిన ఒక కార్యక్రమంలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా ఈ కార్యక్రమలో పాల్గొన్నారు. దీనికి ముందు ఆదివారం ఉదయం ఒక ట్వీట్‌లో కేజ్రీవాల్ 'ఒకేదేశంఒకే ఎన్నిక' హేతుబద్ధతను ప్రశ్నించారు. ఇందువల్ల సామాన్య ప్రజానీకానికి ఒరిగేదేమిటి? ఈ దేశానికి ఏది ముఖ్యం? ఒకదేశం ఒకే ఎన్నికలా? లేక పేదధనిక తారతమ్యాలు లేనివిధంగా అందరికీ సమాన విద్యా? వన్ నేషన్ వన్ ఎద్యుకేషన్ కావాలని కేజ్రీవాల్ అన్నారు.

## రాగల 48 గంటల్లో అల్పపీడనం..

**మొదటిపేజీ తరువాయి**

కరీంనగర్, మహబూబ్‌నగర్‌తో పాటు మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో.. ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ సంచాలకులు వివరించారు. అదే విధంగా ఈ రోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అన్ని జిల్లాల్లో కురుస్తాయని పేర్కొంది. నిన్నటి ఈశాన్య బంగాళాఖాతం, దాని పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉన్న ఆవర్తనం.. ఈరోజు సముద్రమట్టానికి 5.8 కి.మీ. ఎత్తు వరకు అదే ప్రాంతంలో కొనసాగుతూ ఉందని తెలిపారు. ఈ ఆవర్తనం నుంచి ద్రోణి ఒకటి ఉత్తరాంధ్ర తీరం వరకు.. సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్లు మరియు 3.1 కి.మీ ఎత్తు మధ్యలో విస్తరించి ఉందని పేర్కొన్నారు. మరో ఆవర్తనం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతంలో సముద్ర మట్టానికి 4.5 కి.మీ నుంచి 5.8 కి.మీ ఎత్తు మధ్యలో కేంద్రీకృతమై ఉందని వివరించారు.

## సింగరేణి ప్రాంతంలో
# గులాబీ జెండా ఎగరాలి

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. ప్రైవేటీకరణ కుట్రల నుంచి సింగరేణిని సీఎం కేసీఆర్ తప్పించారని అన్నారు. ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకించి సింగరేణి సంస్థను కాపాడారని తెలిపారు. ఆర్టీసీ సంస్థను కూడా ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎదుర్కొన్న సమస్యలను రాష్ట్ర విభజన అనంతరం సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారని గుర్తుచేశారు. తెలంగాణ రాకముందు వారసత్వ ఉద్యోగాల అంశం తీవ్రమైన సమస్యగా ఉండేదని అన్నారు. అప్పట్లో కేవలం 4000 ఉద్యోగాలు మాత్రమే ఇస్తే తెలంగాణ ఏర్పడిన తర్వాత 20 వేల ఉద్యోగాలు కల్పించాలని వివరించారు. కేవలం మానవతా దృక్పథంతో ఆలోచించి సీఎం కేసీఆర్ వారసత్వం ఉద్యోగాలను కల్పించారని చెప్పారు. అదే రకంగా సింగరేణి సంస్థలోని పాఠశాలల టీచింగ్ మరియు నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. తాను కూడా చొరవ తీసుకొని సీఎం కేసీఆర్ తో చర్చిస్తానని అన్నారు. అవసరమైతే సింగరేణి కార్మిక నాయకులతో సీఎంతో సమావేశం ఏర్పాటు చేయించడానికి ప్రయత్నం చేస్తానని చెప్పారు.

## ఇది నాకు మూడో పునర్జన్మ

**మొదటిపేజీ తరువాయి**

జన్మగా భావిస్తున్నారు. ఆ భగవంతుడికి, నేను కోలుకోవాలని కోరుకున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను'' అని కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. అర్ధరాత్రి సమయంలో తనకు పక్షవాత లక్షణాలు కనిపించడంతో వెంటనే వైద్యులను సంప్రదించి ఆసుపత్రిలో చేరానని, వైద్యుల పర్యవేక్షణలతో పూర్తిగా కోలుకున్నానని చెప్పారు. ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదని, స్ట్రోక్ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. డబ్బు కోసమే వైద్యులు పని చేస్తారని చాలామంది తప్పుపడుతుంటారని, కానీ అది నిజం కాదని చెప్పారు. పేషెంట్ల ఆరోగ్యం గురించి వైద్యులు ఎంతో తపన పడుతుంటారని చెప్పారు.

## ఎన్నికలు వాయిదా పడొచ్చు..

**ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య**

**జనగామ, విశాల భారతి:** జనగామ జిల్లా జఫర్‌గడ్ మండల కేంద్రంలోని అలియాబాద్ శివారులో గతంలో సీడీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షలతో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డును నేడు ప్రారంభించిన ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య.. అనంతరం మాట్లాడారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీకి అడ్డం పడ్డవాళ్లే.. మళ్లీ తామే తీసుకొస్తామని మాట్లాడటం చాలా బాధాకరమని కడియం శ్రీహరిని ఉద్దేశించి పరోక్షంగా అన్నారు. నియోజకవర్గ ప్రజలు మొక్కవోని ధైర్యంతో ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల్లో మార్పులు, చేర్పులు.. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ రాబోతుందని దేశం మొత్తంలో ఒకేసారి ఎలక్షన్ రాబోతుందని చెప్పారు. అప్పుడు కూడా మార్పులు, చేర్పులు జరిగేలా ఉన్నాయని అధినాయకుల దగ్గర నుంచి సమాచారం ఉందన్నారు. ఎవరు కూడా అధైర్య పడొద్దని, ఆందోళనకు గురికావద్దని సూచించారు. అందరం 10 సంవత్సరాల నుంచి బీఆర్ఎస్ పార్టీలో ఉంటున్నామన్న ఆయన.. జనవరి 17 వరకు తానే ఎమ్మెల్యేనని తెలిపారు. ఎన్నికలు కూడా పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం ఉందన్నారు.

## నేడు ఇందిరాపార్క్ వద్ద
# టీడీపీ ధర్నా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు నిరసనగా నిర్వహించే మహాధర్నాను సక్సెస్ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. కాలయాపన చేస్తూ.. ప్రభుత్వం వైఫల్యం చెందిన కారణంగా.. సోమవారం హైదరాబాద్ లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర, రాష్ట్ర కమిటీల సభ్యులు,పార్టీ అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, పార్లమెంట్ అధ్యక్షులు,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కాసాని జ్ఞానేశ్వర్ కోరారు.

# అప్పుడు బీజేపీపై ఆరోపణలు చేశారు

**మొదటిపేజీ తరువాయి**

కేసుల నుంచి తప్పించుకోవడానికే బీజేపీకి మద్ద తిస్తున్నారని మండిపడ్డారు. ఇందుకే దేశవ్యాప్తంగా రాజకీయాల్లో మార్పులు వస్తున్నాయన్నారు. ఎంఐఎం మీద పోటీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అని చెప్పారు. ఇప్పుడు ఆయన కూడా బీజేపీ తీర్థం తీసుకున్నారన్నారు. ఇండియా కూటమిని చూసి బీజేపీ భయపడుతుందని నారాయణ ధ్వజమెత్తారు. ఇండియా కూటమి సమావేశం జరగ్గానే వెంటనే ప్రత్యేక నోటిఫికేషన్ ఇచ్చి పార్లమెంట్ సమావేశాలు నిర్వహిస్తోందని ఆక్షేపించారు. రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీని తాము బహిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ కమిటీని అందరం కలిసికట్టుగా నిర్వీర్యం చేయాలని ఇతర పార్టీలను కోరారు.




రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన గోలి శ్రీనివాసరెడ్డి ఆదివారము ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసిఆర్, గోలి శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. తనపై నమ్మకము ఉంచి ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.





పద్మమోహన అవార్డ్స్ జూబ్లీ సెలబ్రేషన్స్ లో భాగంగా సినీ నటులు మురళీమోహన్, సుమన్,జయసుధ చేతుల మీదుగా అవార్డు పొందిన ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్ఫ్రా మేనేజింగ్ డైరెక్టర్ పారుపాటి శ్రీనివాస్ రెడ్డి



# బరిలో ఎవరున్నా 'రేగా' దే విజయం

- తనదైన శైలిలో కాంతారావు చెరగని ముద్ర
- 'రేగా' కి రోజురోజుకి పెరుగుతున్న ఫాలోయింగ్
- అభివృద్ధి చేయటంలో తనకు తానే సాటి
- బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్న ప్రజలు



**మణుగూరు, విశాల భారతి:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు మరికొద్ది రోజులే ఉండడంతో ముందుకు ఎన్నికల ప్రచారంతో ప్రధాన పార్టీలు పల్లెబాట పట్టాయి. ఇప్పటినుండి ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలతో బిజీ అయిపోయారు, దీంతో నియోజకవర్గంలో రాజకీయ వేడి మొదలయ్యింది. ఆయా పార్టీల నుంచి టికెట్లను ఆశిస్తున్న పలువురు నేతలు సైతం ప్రజల్లోకి వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పినపాక అభ్యర్థి రేగా కాంతారావు పేరు ప్రకటించిన విషయం తెలిసిందే. రేగా పేరును ప్రకటించడంతో నియోజకవర్గంలో సంబరాలు మొదలయ్యాయి. రోజురోజుకీ నియోజకవర్గంలో కొన్ని వేల మంది బీఆర్ఎస్ లోకి వలసలు మొదలయ్యాయి, దీంతో ప్రజలంతా బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారు, పినపాక అడ్డాలో మన్యం బిడ్డ రేగా తనదైన శైలిలో ప్రజల మనసుల్లో చిరగని ముద్ర వేసుకున్నారు. మళ్లీ రేగానే రావాలి అన్న నినాదం పినపాక నియోజకవర్గం లో మార్మోగుతుంది. ఈసారి పక్క వ్యూహాలతో రేగా కాంతారావు నియోజకవర్గం లో వరుస పర్యటనలు చేస్తున్నారు. ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతూ, ఆయన కార్యకర్తలతో వరుస సమావేశాలు నిర్వహిస్తూ అస్త్రశాస్త్రాలకు పదును పెడుతున్నారు. ఎన్నికల కోలహాలానికి కొంత సమయం ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ప్రభుత్వ రేగా కాంతారావు పర్యటన చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతో ఎన్నికల కోలాహలం తలపిస్తుంది. నియోజకవర్గంలో రేగ కాంతారావు వెంట ఉండే జనం ఫాలో ను చూసి ఈసారి జరిగే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గ బరిలో ఎవరున్నా రేగాదే విజయం అని స్వయంగా కొంతమంది రాజకీయ విశ్లేషకులు మాట్లాడటం చర్చనీయా సంఘం మారింది. రేగా కాంతారావు జనంలోకి దూసుకుపోతుండగా మరో దిక్కు కాంగ్రెస్లో ఎలాంటి ఉత్సాహం లేకపోవడంతో అక్కడ కొంతమంది కాంగ్రెస్ సభ్యులను చర్చకు దారితీస్తుంది. ఏది ఏమైనప్పటికీ పినపాక ఏరియాలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు జనం మధ్యలో ఉండి వారి సమస్యల కోసం,సంక్షేమం కోసం కృషి చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి లక్ష్యాలను అభిమాన నాయకుడైన రేగా కాంతారావు నెరవేర్చుతున్నారు. ప్రతిరోజు పినపాక నియోజకవర్గం లో రేగా ఏదో ఒక కార్యక్రమానికి హాజరవడంతో ఆయన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అక్కడికి చేరి హడావిడి చేయడంతో పాటు ఘన స్వాగతం పలుకుతుండడం పట్ల చుట్టూ ఉండే ప్రజలంతా రేగాను ఢీకొట్టే అభ్యర్థి ఎవరు లేరు అని మాట్లాడుకోవడం ఇంకా గమనార్హం. దీంతో రానున్న ఎన్నికల్లో రేగా విజయాన్ని ఎవరు ఆపలేరని రేగాకి ఓటు వేసి మా నాయకుడిని గెలిపించుకుంటామని పినపాక నియోజకవర్గ ప్రజలు అంటున్నారు.

# రాపోలు సుధాకర్‌కు ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు




**దేవరుప్పుల, విశాల భారతి :** ప్రభుత్వ జూనియర్ కళాశాల దేవరుప్పుల మండలకేంద్రంలో గత ఐదేండ్ల నుంచి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న రాపోలు ప్రభాకర్ ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు ప్రకటించారు. వీరు గత ఐదేండ్లలో కాలేజీలో అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. 150 అడ్మిషన్స్ ఉన్న కాలేజీలో ఇప్పుడు 350 అడ్మిషన్స్ తీసుకెళ్లారు. ఐదు సంవత్సరాల నుంచి విద్యార్థుల రిజల్ట్స్ ప్రమాణమి 70 శాతం పైగా ప్రతి సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణత సాధిస్తున్నారు. మీరు ఇంత క్రితం పని చేసినటువంటి నెక్కొండ, రంగసాయిపేట కళాశాలలో సుమారు ఐదు వింటర్ స్పెషల్ క్యాంప్స్ ఎన్ఎస్ఎస్ క్యాంప్స్ నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు.తొర్రూరు మండలం పోప అధ్యక్షునిగా పనిచేస్తూ ప్రతి ఏటా ప్రతిభ కలిగిన పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు నగదు పురస్కారాలు అందజేయడం జరిగింది.అదేవిధంగా గత సంవత్సరము పేద విద్యార్థినికి 50వేల రూపాయలు వసూలు చేసి అమ్మాయికి నీట్ కోచింగ్ కోసం ఫీజు కట్టడం జరిగింది. అదేవిధంగా చర్లపాలెం గ్రామానికి చెందినటువంటి జిగిజర్ల విజయ్ అనే అబ్బాయికి నీ కోచింగ్ కొరకు పదివేల రూపాయలు డొనేషన్స్ వసూలుచేసి ఇవ్వడం జరిగింది.అంతేకాకుండా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపనలో మెంబర్గా ఉండి త్వరలో వారి యొక్క విగ్రహాన్ని స్థాపించినారు.అంతేకాకుండా వీరి యొక్క కుమారుడు రాపోలు సాయి వంశీ ఎంబిబిఎస్ ఔట్ సర్జన్ చేస్తున్నారు. అదేవిధంగా వీరి యొక్క అమ్మాయి రాపోలు సౌమ్య ఎంబిబిఎస్ థర్డ్ ఇయర్ ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ లో చదువుతున్నారు.



# వడాయిగూడెంలో వైభవంగా బోనాలు

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో కంఠమహేశ్వర స్వామి , ఊర పోచమ్మ తల్లి , ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల బోనాల జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఆదివారం తెల్లవారుజాము నుంచి గ్రామ ప్రజలు , మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవార్లకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి బోనాలు సమర్పించారు. శ్రావణమాసం కావడంతో గ్రామ గ్రామాన బోనాల పండగ జాతర ఊపందుకుంది. గ్రామంలో శనివారం గౌడ కులస్తులు కంఠమహేశ్వర స్వామికి సమర్పించగా , ఆదివారం రోజున మరి కొంతమంది గౌడ కులస్తులు మరియు ఎస్సీ కాలనీలోగల ఊర పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించనున్నారు. వారు వాళ్ళ వాళ్ళ దేవుళ్లకు ఘనంగా బోనాలు సమర్పించడానికి తెల్లవారుజాము నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. రెండు రోజులపాటు జరగనున్న జాతరలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. రెండో రోజైన ఆదివారం నాడు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ గ్రామ దేవతల గుడి రంగులకు , లైటింగ్ ఇతర సౌకర్యాలకు ఒక లక్ష రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. బోనాల ఉత్సవాల సందర్భంగా పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గ్రామ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలతో నిఘా పెట్టామని గ్రామ సర్పంచ్ గుండు మనీశ్ గౌడ్ తెలిపారు. అనంతరం రాష్ట్ర టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ కుటుంబ సభ్యులతో కలసి గ్రామ దేవుళ్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామా దేవతల ఆశీస్సులు భక్తులకు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్ , రాష్ట్ర టీయూడబ్ల్యూజే కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ , వార్డు సభ్యులు కోట పోచయ్య , చుక్కల కమలమ్మ , శెట్టి సంతోష , ఎశబోయిన లక్ష్మి , పబ్బాల మాధవి , కో ఆప్షన్ సభ్యులు కళ్లెం కృష్ణ గౌడ్ , గౌడ సంఘం అధ్యక్షుడు బబ్బురి పోశెట్టి గౌడ్ , కుల పెద్దలు శెట్టి కిరణ్ యాదవ్ , బబ్బురి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# త్రయోదశ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి 'ఎర్రబెల్లి'

**మహబూబాబాద్/ తొర్రూర్, విశాల భారతి :** తొర్రూర్ పట్టణ కేంద్రంలో మురళీకృష్ణ మందిరలో త్రయోదశ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మంత్రి దయాకర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకృష్ణ తత్వాన్ని అర్థం చేసుకోవడం కష్టమని కానీ భగవద్గీతలో కృష్ణ భగవానుడు చెప్పిన జీవిత సత్యాలను పోతనమధ్యుడు అత్యంత సహజంగా మధురంగా మనసుకు హత్తుకునే విధంగా అర్థం చేశాడని అన్నారు. గీతా సారం జీవితానికి సోపానంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని భగవద్గీత మార్గంను ఎంచుకొని, జీవిస్తే జీవితం పరమానంద భరితంగా మారుతుందని సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు ప్రాప్తిస్తాయని ఆయన అన్నారు తాను ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు నిర్వాహకులకు శుభాకాంక్షలు అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల విశాల భారతి :** మండలం, కోల్కొండ గ్రామానికి చెందిన కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి కూతురి వివాహానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు 'హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.




# వల్లపురంలో ఘనంగా బోనాల పండుగ

**నడిగూడెం, విశాల భారతి :** మండలంలోని వల్లాపురం గ్రామంలో ముత్యాలమ్మ బోనాల పండుగను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు ఎత్తుకొని గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరి ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని బోనాలు చెల్లించుకొని తమ మొక్కను తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అన్ని పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు- జిట్టా నగేశ్

**చిట్యాల, విశాలభారతి :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలని నియంత్రించటంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విమర్శించారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ నిరసన ప్రదర్శన నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగేష్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల మోడీ సర్కార్ పాలనలో గ్యాస్ ధరలు బారెడు పెంచి, ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని జానెడు తగ్గించటం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు మెట్టు నరసింహ, మెట్టు పరమేష్ పార్టీ నాయకులు మెట్టు మల్లేష్, చంద్రయ్య, బాతరాజు ఇస్తారి, రవి ,గోపాల్ ,మేడి చంద్రయ్య, పాపయ్య వివిధ ప్రజా సంఘా ల నాయకులు బాతరాజు వంశీ, జక్కల సతీష్, బూడిద వెంకటేష్, మెట్టు శివ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి**

**విశాల భారతి, హైదరాబాద్:** "మేరా బూత్, సబ్ సే మజ్ బూత్" కార్యక్రమంలో భాగంగా కాచిగూడ భూమన్న గల్లీ లోని పలు అపార్ట్‌మెంట్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లలో ఓటర్ వెరిఫికేషన్ ఎన్‌రోల్‌మెంట్ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ఓటర్లకు ఎన్‌రోల్‌మెంట్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ప్రతి బూతు వారీగా బూతు లెవెల్స్ ఆఫీసర్స్‌ను పంపించే కార్యక్రమం జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

ఉదయం నుంచి సాయంత్రం వరకు వారు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటరు లిస్టులో నమోదు సంబంధిత దరఖాస్తు ఫారాలు, అడ్రస్ మార్పు, యువ ఓటర్ల నమోదు తదితర సేవలను వినియోగించుకోవచ్చని కిషన్ రెడ్డి చెప్పారు. ఓటరు లిస్టులో తప్పులు సరిదిద్దుకోవడంతో పాటు 18 ఏళ్లు పైబడిన వారు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. తనకు ఓటు హక్కు కలిగిన బర్కత్‌పురా పోలింగ్ బూత్‌లోని కొన్ని బస్తీలు, కాలనీ ప్రజల్లో తాను కూడా ఈ రోజు అవేర్‌నెస్ తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నట్లు కిషన్ రెడ్డి వెల్లడించారు. దాంట్లో భాగంగానే తాను ఇవాళ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం పూర్తయిన తర్వాత వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో ఆన్‌లైన్‌లో చెక్ చేసుకోవాల్సిందిగా సూచించారు.



# బీఆర్ఎస్ లీడర్లతో 'ఎర్రబెల్లి' రివ్యూ

**దేవరుప్పుల, విశాల భారతి:** మండలకేంద్రం లోని కామారెడ్డి గూడెం గ్రామ పర్దిలో ఉన్న ఎమ్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు వివిధ గ్రామాల ఇంచార్జ్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు ,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ ముఖ్య నాయకులతో రేపు వల్మీడిలో జరుగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ఠ, దేవాలయ ప్రారంభోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



# 'తుమ్మల' కు బీఆర్ఎస్ ఎంతో చేసింది

– ఓడినా మంత్రి పదవి ఇచ్చింది
– తుమ్మల స్వార్థం కోసం జిల్లా బలి
– మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**విశాలభారతి, హైదరాబాద్:** తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ ని వీడి కాంగ్రెస్ లో చేరుతున్న నేపథ్యంలో ఆయనపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్. తుమ్మల పేరెత్తకుండానే ఆయనకు బీఆర్ఎస్ పార్టీ ఎంత ప్రాధాన్యతనిచ్చిందో గుర్తు చేశారు. ఓడిపోయినా కూడా పిలిచి మరీ మంత్రి పదవి ఇచ్చారన్నారు. 76ఏళ్ల చరిత్రలో ఖమ్మంకు తొలిసారి మంత్రి పదవి ఇస్తే ఎందుకంత కడుపు నొప్పి అని ప్రశ్నించారు. కొందరికి కడుపు నొప్పి వస్తే, అందరికీ రావాలని భావిస్తున్నారని విమర్శించారు. వారి స్వార్ధ రాజకీయాల కోసం జిల్లాను బలి పెడదామనుకుంటే దానికి ప్రజలు సిద్ధంగా లేరని వెల్లడించారు పువ్వాడ. అభివృద్ధిలో ఖమ్మం జిల్లా ముందుందని దానిని వెనుకకు నెట్టాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు మంత్రి పువ్వాడ అజయ్. ఖమ్మంకు మంత్రి పదవి రావడం వల్లే రూపు రేఖలు మార్చగలిగామని చెప్పారు మంత్రి పువ్వాడ అజయ్. సీఎం కేసీఆర్ ఇచ్చిన ప్రోత్సాహం వల్లే అది సాధ్యమైందన్నారు. వాక్ శుద్ధితోపాటు, లక్ష్య శుద్ధి ఉండాలని సీఎం కేసీఆర్ ఎప్పుడూ చెబుతుండేవారని, ఆయన బాటలోనే తాను నడుస్తూ ఖమ్మంను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నానని చెప్పారు. ఖమ్మం నెహ్రూనగర్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడిన మంత్రి, తుమ్మలపై పరోక్షంగా విమర్శలు ఎక్కుపెట్టారు.

నేను ఖమ్మంనే నమ్ముకుని ఉన్నా..

గతంలో తన తండ్రి, ఇప్పుడు తాను.. ఖమ్మంనే నమ్ముకుని ఉన్నామని చెప్పారు మంత్రి పువ్వాడ అజయ్. కానీ కొందరు పక్క చూపులు చూస్తున్నారని, ఆ నియోజకవర్గం, ఈ నియోజకవర్గం అంటూ వెళ్తున్నారని పరోక్షంగా తుమ్మలను ఎద్దేవా చేశారు. మొత్తమ్మీద పార్టీనుంచి వెళ్లిపోతున్న తుమ్మలను కాస్త ముందుగానే టార్గెట్ చేశారు మంత్రి అజయ్. పార్టీ ఆయనకు గౌరవం ఇచ్చి, సముచిత స్థానం కల్పించినా.. పార్టీకోసం నిలబడకుండా బయటకు వెళ్తున్నారని విమర్శించారు.



# చదువుతోనే పేదల బతుకుల్లో వెలుగులు

- చిమాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
- చిడాక్టర్ నాగరాజు కి పలువురు నాయకుల అభినందనలు

**పాలేరు, విశాల భారతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన తిమ్మిడి నాగరాజ్ ఉస్మానియా యూనివర్సిటీ లో తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళల రాజకీయ సాధికారత, ప్రజాస్వామిక భాగస్వామ్యం అనే అంశంపై పరిశోధన చేసి పీహెచ్‌డీ పట్టాను పొందిన సందర్భంగా తిమ్మిడి నాగరాజును బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎన్నబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని నాగరాజుని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ చదువుతోనే పేదల బతుకుల్లో వెలుగులు నిండుతాయని చదువుకు పేదరికం అడ్డు కాదని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మారుమూల గ్రామం బచ్చోడులో నిరుపేద అట్టడుగు దళిత కులాల్లోని యాచక కులమైన బైండ్ల కులంలో (మాదిగ ఉపకులం) లో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను ఎదుర్కొని తన తల్లిదండ్రులు తిమ్మిడి వెంకన్న. సుభద్ర.వివిధ ప్రాంతాలకు వలస కూలీలుగా పనులకు వెళ్లేవారు ఆ సందర్భంలో ప్రాథమిక విద్యాభ్యాసంలోనే చదువుకు ఆటంకం ఏర్పడిన చదువును ఎక్కడ నిర్లక్ష్యం చేయకుండా తన బాబాయి తిమ్మిడి హనుమంతరావు ప్రోత్సాహంతో చదువుకుంటూ పి డి ఎస్ యు ఉద్యమాలకు ఆకర్షితుడై విద్యార్థి ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవాడని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తిమ్మిరి నాగరాజు మాట్లాడుతూ మలి దశ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర వహించి తెలంగాణ ఏర్పడే అంతవరకు అలుపెరగని పోరాటం చేసి అనేక కేసులు బనాయించి జైల్లో నిర్బంధించిన తన పోరాటం ఆపకుండా తెలంగాణ కొరకై ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జరిగిన ఉద్యమంలో రబ్బర్ బుల్లెట్లను బాష్ప వాయువు లను పోలీసుల కాల్పులను సైతం లెక్కచేయకుండా ఇటు ఖమ్మం జిల్లాలో అటు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా అనేక పోరాటాల్లో పాల్గొని,విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలకంగా ఉంటూనే చదువులు కూడా ఉన్నత మార్గం దిశగా అడుగులు వేసి యూనివర్సిటీ అత్యున్నతమైన పిహెచ్డి పట్టా పొందడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎంపీపీ, జడ్పిటిసి చంద్ర అరుణ , ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఆమంచి నాగేశ్వరరావు, అడ్వకేట్ బిచ్చల తిరుమలరావు, రాజారాం సర్పంచి బాణాల మధుసూదన్ రెడ్డి, బచ్చోడు తాండ సర్పంచి బానోత్ బిక్షం, హస్నాబాద్ సర్పంచ్ బొబ్బిలి భారత్ చంద్ర,ఉన్నం రాజశేఖర్ ,తేజ నాయక, అడ్వకేట్ జిలకర చంద్రమౌళి, బహుజన న్యూస్ సీఈవో జిలకర కృష్ణకర్ ,రవి, మహేష్, మురళీకృష్ణ, సైదులు,స్,రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నేడు వల్మీడిలో సీతారాముల విగ్రహాల పునః ప్రతిష్ఠాపన

- చినజీయర్ స్వామి చేతుల మీదుగా కార్యక్రమాలు
- హాజరు కానున్న మంత్రులు హరీశ్ రావు, ఇంద్రకరణ్
- వల్మీడి సహా పక్క గ్రామాల్లో పండుగ వాతావరణం
- ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని మంత్రి 'ఎర్రబెల్లి' పిలుపు

పాలకుర్తి, విశాల భారతి : జనగామ జిల్లా పాలకుర్తి మండలం వల్మీడి లో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల పున: ప్రతిష్ఠాపన, దేవాలయ పున: ప్రారంభ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళ వాయిద్యాలు, శ్రీ లక్ష్మీ సహిత శ్రీ విష్ణు సహస్రనామ, రామ రక్షా స్తోత్ర పారాయణాదులు జరిగాయి. గోపూజ, ప్రతిష్ట అనుజ్ఞ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రక్షా బంధనము, ఋత్విక్కరణమ్, దీక్ష వస్త్రాధారణ, అంకురారోపణం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆఖరి ఘట్టమైన విగ్రహాల పున: ప్రతిష్ఠాపన సోమవారం వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. 4 రోజులుగా జరుగుతున్న ఈ ఉత్సవాలకు తరలి వచ్చే భక్తుల కోసం అన్ని సదుపాయాలను కల్పించారు. వల్మీడి రాములోరి గుట్ట మీదే కాదు. ఆ వల్మీడి గ్రామంతో సహా, ఆ చుట్టుముట్టు గల అన్నిగ్రామాల్లోనూ పండుగ వాతావరణం ఉట్టిపడేలా మామిడి తోరణాల అలంకరణలు జరిపారు. తీర్థ ప్రసాదాల వితరణతోపాటు భక్తులకు ఆ సీతారాములవారి కరుణా కటాక్ష వీక్షణాలు లభించే విదంగా దర్శనాలు జరుగుతున్నాయి.

ఆదివారం మంత్రి పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ గ్రామ గ్రామాన తిరుగుతూ మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహిస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు పుర ప్రముఖులతో ఏర్పాట్లపై సమీక్షలు జరిపారు. వివిధ గ్రామాల నుంచి ప్రత్యేకంగా వల్మిడికి బస్సులు వేస్తున్నందున ప్రజలు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాల్సిందిగా మంత్రి వారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల పెద్ద వంగర తొర్రూరు రాయపర్తి మండల కేంద్రాల్లో మంత్రి పలువురితో కలిసి ఈ బెరకు సమావేశాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ, ఆది కావ్యంగా కీర్తినందుకున్న రామాయణాన్ని రాసిన వాల్మీకి వల్మీడికి చెందిన వాడుగా చరిత్ర బెబుతున్నది. ఇక్కడి మునుల గుట్ట మీద వాల్మీకి తపస్సు చేసేవాడట. ఆ పక్కనే ఉన్నరాములోరి గుడి మీద రాముడు, సీత ఉండేవారట. రాముడు, సీత స్వయంభువులుగా వెలిశారని, ఆయన పాదాలు కూడా ఇక్కడ ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. ఆ రెండు గుట్టల మధ్య వాల్మీకి పురం ఉండేదని, కాల క్రమంలో అక్కడి ప్రజలంతా వల్మీడి గ్రామాన్ని నిర్మించుకున్నారని చెబుతారు. ఇక ఇక్కడికి కూతవేటు దూరంలోనే మహాకవి పాల్కురికి సోమనాథుడు, సహజకవి బమ్మెర పోతనల జన్మస్థానాలున్నాయి. ఇంత పురాతన సాహిత్య చరిత్ర ఉన్న ప్రాంతం ఈ భూమి మీద మరోటి లేదు. ఇంత గొప్ప చారిత్రాత్మక ప్రాంతానికి మనమంతా చెందిన వారం కావడం మన అదృష్టం. అన్నారు. వల్మీడి రాములోరి గుట్ట మీద స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని పునః ప్రారంభిస్తున్నాం. ఆలయంలోని విగ్రహాల పునఃప్రతిష్ఠాపన కార్యక్రమాలు ఈ నెల 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వాముల వారి విగ్రహాల పున: ప్రతిష్ఠాపన జరగనుండగా, అత్యద్భుతంగా తీర్చి దిద్దిన, కొత్తగా నిర్మించిన దేవాలయాన్ని సీఎం కెసిఆర్ చేతుల మీదుగా ప్రారంభించాల్సి ఉంది. అనివార్య కారణాల వల్ల సీఎం రాలేకపోతున్నారు. అయితే అదే రోజు మంత్రులు హరీష్ రావు, ఇంద్రకరణ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు రానున్నారు. ఈ కార్యక్రమాలకు సకుటుంబ సపరివార సమేతంగా తరలి రావాలని ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మరోసారి పిలుపునిచ్చారు.

ఈ మునుల గుట్ట మీదే వాల్మీకి ఘోర తపస్సు చేశాడట. దీంతో ఆయన చుట్టూతా పెద్ద వాల్మీకం అంటే... పుట్ట ఏర్పడిందట! 24వేల శ్లోకాలలో శతకోటి అక్షరాలున్నాయి. ఆ విధంగా రామాయణం మహా కావ్యం అయింది. ఆ వాల్మీకి మన వాడు, ఇక్కడి వాడు కావడం మనందరికీ గర్వకారణం. మనందరికి పుణ్యం. పూర్వ జన్మ సుకృతం. అని మంత్రి వివరించారు. ఇక్కడ ప్రతి ఏటా శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. వల్మీడీలో తలంబ్రాలు పడిన తర్వాతనే భద్రాచలంలో తలంబ్రాలు పడతాయని ప్రతీతి. ఇంత గొప్ప దేవాలయాన్ని పునరుద్ధరించి పూర్వ వైభవం తేవాలని సంకల్పించాను. సీఎం కేసీఆర్ గారు అండగా నిలిచారు. అడిగిన వెంటనే నిధులు ఇచ్చి ప్రోత్సహించారు. ఐదు కోట్ల రూపాయలతో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభమైందని, రూ.50 కోట్లు దాటిందని మంత్రి తెలిపారు.

**30 వేల మందికి ఏర్పాట్లు**

నాలుగు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు 30 వేల మందికి తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మీరు షామియానాలు, టెంట్లు కుర్చీలు ఇతర వసతులను ఏర్పాటు చేసినట్లు మంత్రి చెప్పారు.

**ఏర్పాట్ల పర్యవేక్షణకు కంట్రోల్ రూం**

మొత్తం ఏర్పాట్లను పర్యవేక్షించడానికి పూర్తి బాధ్యతలు జిల్లా కలెక్టర్ కు అప్పగించారు. అలాగే ఆలయం ప్రాంగణంలో ఏర్పాట్ల బాధ్యతలను పాలకుర్తి దేవస్థానం ఇఓ లక్ష్మీ ప్రసన్నకు అప్పగించారు. పారిశుద్ధ్యం, బారికేడ్లు, పార్కింగ్, ప్రసాద వితరణ, హెలీ ప్యాడ్, బస్సులు, గుట్టపైన కళ్యాణోత్సవం, పునః ప్రతిష్ఠాపన, వాలంటీర్లు వంటి వాటిని పర్యవేక్షించడానికి ప్రత్యేకంగా గుట్టపైన ఓ కంట్రోల్ రూంని ఏర్పాటు చేశారు.

**కళ్యాణోత్సవానికి రూ.516**

కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.516 చెల్లించాలని నిర్ణయించారు. ఈ మొత్తం కు రశీదులు పొందాలని, ఈ టికెట్లు తీసుకున్న వాళ్లందరికీ ఆ రోజు కళ్యాణోత్సవంలో పాల్గొనే అవకాశం ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు. అయితే విగ్రహాల ప్రతిష్ఠాపన దేవాలయ పున ప్రారంభం జరిగిన తర్వాత రావుల వారి కల్యాణోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలు చూడాలనుకునేవారు ఉదయం 9 గంటలకల్లా దేవాలయానికి చేరుకోవాలని పూజారులు సూచించారు. నేరుగా కళ్యాణానికి హాజరు కావాలనుకునేవారు 11:30 గంటలకు వస్తే సరిపోతుంది అని తెలిపారు.

మరికొన్ని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

వల్మీడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పునః ప్రారంభ0 సందర్భంగా రూ.25 కోట్లతో పాలకుర్తిలో నిర్మిస్తున్న పర్యాటక హోటల్ శంకుస్థాపన, మిషన్ భగీరథ అతిథి గృహం ప్రారంభోత్సవం, బమ్మెర, పాలకుర్తిలోని మరికొన్ని కార్యక్రమాలకు ఒకే చోట నుంచి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి.



# ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**రాజీవ్ నగర్ లో శ్రావణ మాస సంబరాలు**

**భద్రాచలం, విశాల భారతి:** భద్రాచలం రాజీవ్ నగర్ చెరువు ప్రాంతంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. ముత్యాలమ్మ అమ్మవారిని పట్టణ పురవీధుల్లో ఊరేగించుకుంటూ పూనకాలతో భక్తులు సందడి చేశారు. ప్రత్యేకించి శ్రావణమాసం పండుగను ఏటా అమ్మవారిని పూజిస్తాం అని అమ్మవారి భక్తుడు పునుగు పాటి ప్రసాద్ తెలిపారు. 5 రోజులు ఈ శ్రావణమాస ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి మొక్కులను సమర్పించి వెళ్తారని ఆయన తెలిపారు.

# సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించాలి

**మైనార్టీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా**



**పాల్వంచ, విశాల భారతి :** పాల్వంచ పట్టణంలోని ప్రధాన రహదారి కేఎస్పీ రోడ్డు నుంచి అల్లూరి సెంటర్ వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభించి మోక్షం కల్పించాలని మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యండీ. యాకూబ్ పాషా ఆదివారం ఒక ప్రకటనలో కలెక్టర్ ని కోరారు. గత యేడాది సుమారు 5 కోట్ల తో అంబేద్కర్ సెంటర్ నుండి అల్లూరి సెంటర్ వరకు సుమ్రరు 1.2 కి.మీ ల రహ దారి విస్తరణ పనులతో పాటు రోడ్డు మధ్యలో డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ నేటి వరకు లైటింగ్ ను అధికారులు ప్రారంభించలేదని, ప్రధాన రహదారి కావడంతో ప్రజలు రాత్రి వేళ ఇబ్బందులకు గురి అవుతున్నారని, పాల్వంచ పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని సెంట్రల్ లైటింగ్ వెంటనే ప్రారంభించడానికి తగు చర్యలు చేపట్టాలని ఆయన కొరారు.



# పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు మేలు

**పాలేరు, విశాల భారతి :** సుమారు ఐదేండ్ల నుంచి తెలుగు రాష్ట్రాల్లో ప్రతి పంట సాగు చేసే రైతులు చీడపీడలు గులాబీ రంగు పురుగుతో తీవ్రంగా నష్టం కలిగిస్తుంది. ప్రతి పంటల్లో నాణ్యమైన ప్రతి పంట సాగు చేసేందుకు లూయిస్ డ్రేఫస్ కంపెనీ ఎల్ డి సి జాగృతి ప్రాజెక్టు లో భాగంగా ప్రత్తి లో గులాబి రంగు పురుగు నివారణకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో రైతులకు గులాబీ రంగు పురుగు నివారణకు ప్రత్యేకంగా రైతులకు ఆహ్వానం కల్పించి నివారించేందుకు లింగాకర్షణ బుట్టలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎల్డిసి ప్రతినిధి చిట్టి మల్ల అఖిలేష్ మాట్లాడుతూ ప్రతి సాగు చేసే రైతులు చీడపీడలతో గులాబి రంగు పురుగు తో తెలంగాణ పత్తి పంట రైతులు నష్టపోతున్నారని ఎల్డీసీ కంపెనీ వారు ఎన్నో దేశాల్లో అవగాహన కల్పిస్తూ భారత దేశంలోని తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాలనే ఈ అవగాహన కల్పించామని తద్వారా ప్రతి జిల్లాకి తెలియజేసే విధంగా రైతులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. గులాబీ రంగు పురుగు పత్తి సాగులో ఎంతో తీవ్రత చూపిస్తుందని ఆ వ్యాప్తి కలిగిన చోట పూర్తిగా పత్తి పంట నాశనం అవుతుందని దానిని అధిగమించేందుకు ఎల్డిసి కంపెనీ వారు చేపట్టిన పంట సస్యరక్షణలో భాగంగా లింగాకర్షణ బుట్టలను పెట్టడం ద్వారా గులాబీ రంగు పురుగును అరికట్టొచ్చని వారు తెలిపారు ప్రపంచ దేశాల్లో పత్తి పంటను సాగు చేసేది చైనా తరువాత భారతదేశమైనని విస్తరణలో ఉన్న భూభాగంలో భారతదేశంలో ప్రతి పంటను సాగు చేయగా తక్కువ విస్తరణలో ఉన్న చైనా తక్కువ పత్తి పంటను సాగు చేసి ఎక్కువ దిగుబడి సాధిస్తుందని ఆయన అన్నారు దీని అంతటికీ కారణం సస్యరక్షణ చర్యలు చేపట్టకపోవడం కారణమని ఆయన వివరించారు. వచ్చిన ప్రతి రైతులందరికీ ఉచితంగా లింగాకర్ష బుట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బేయర్ క్రాఫ్ సైన్స్ తెలంగాణ మేనేజర్ డి. లక్ష్మి నారాయణ, ఎల్ డి సి ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేశ్ ఎల్ డి సి ఉపేందర్ రెడ్డి, వాద్వాని ప్రతినిధి సైదా మరియు రైతులు పసలాది ముత్తయ్య, యన్. వీరన్న, కంపాటి శేషయ్య, చామకూరి వెంకన్న రాయల రాజా కంపాటి శ్రీనివాసరావు పులిగుజ్జు వెంకటస్వామి పప్పుల సుధాకర్ ధనియాకుల వెంకటేశ్వర్లు అంగిరేకుల బిక్షం తదితరులు పాల్గొన్నారు



# చల్లంగ చూడు తల్లి

- దేవాలయాలకు పోటెత్తిన భక్తులు
- ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మండలంలో బోనాల సందడి నెలకొంది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మండలాల్లోని పలు గ్రామాల్లో ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు అలరించాయి. ఉదయం నుంచే దేవాలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. బోనాలను సమర్పించి చల్లంగ చూడాలని ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. ఆమనగల్లులో రజకుల ఆధ్వర్యంలో ఈదమ్మ బోనాలు, గౌరారంలో పోచమ్మ బోనాలు గ్రామస్తులు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని పోచమ్మ దేవతను వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రదక్షిణలు చేసి ఒడిబియ్యంతో పాటు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామల కార్యక్రమాలలో జిల్లా ఎస్టీ, ఎస్సి మానిటరింగ్ కమిటీ సభ్యులు పత్య నాయక్, ఎంపిటిసి నిట్ట మంగమ్మ నారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ రావు, వెంకటాపురం శివ, లక్ష్మణ రావు, శ్రీనివాస రావు, వెంకటయ్య, ఆమనగల్లులో పాతకోట నర్సింహా, మద్దూరి నర్సమ్మ, కానుగుల అంజయ్య, పాతకోట యాదయ్య, నాగిళ్ళ జగన్ (ఎన్ఎన్ఆర్ ) మద్దూరి అయోధ్య, నాగిళ్ళ చంటి, సోమరాజు యాదగిరి, పాతకోట వెంకటయ్య, పాతకోట శ్రీశైలం, నాగిళ్ళ శ్రీను పాల్గొన్నారు.



# తెలంగాణను రక్షించుకోవడానికి మరో ఉద్యమం

**మాజీ ఎంపీ రవీంద్ర నాయక్**

**దేవరుప్పుల, విశాల భారతి :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దేశ్‌ముఖ్ గుండాలను, నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి, జాటోతు థాను నాయక్ విగ్రహాన్ని మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ ప్రతిష్ఠించారు. ఆయన దేవరుప్పుల మండలం, ధర్మాపురం గ్రామం, పడమటి తండాలోని థాను నాయక్ సోదరుడు దర్గ్యా నాయక్ దగ్గరికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి తో కలిసి మాజీ ఎంపీ, నేషనల్ న్యూ ఎలక్షన్ కమిటీ సభ్యుడు రవీంద్ర నాయక్ వెళ్ళి అతను చేసిన సేవలను,పోరాటాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం థాను నాయక్ కుటుంబీకులు వీర మరణం పొందిన నేలను పరిశీలించారు.అదే విధంగా థాను నాయక్ సమాధిని వారి కుటుంబీకులు జ్ఞాపకార్థంగా నిర్మించుకున్న సమాధిని పరిశీలించి అక్కడే స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయించి, ధర్మాపురం గ్రామచౌరస్తాలో థాను నాయక్ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించేందుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడు థాను నాయక్ సహోదరుడు దర్గ్యా నాయక్ సాక్షిగా ఏతెలంగాణను భూస్వాముల చెరనుండి సాయుధ పోరాటం ద్వారా సాధించే క్రమంలో మొట్ట మొదట థాను నాయక్ నాయకత్వంలో మైదంచెర్వు తండ భూములను పేదలకు పంపిణీ చేసిన చరిత్ర థాను నాయక్ దని.. యువతకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చేసుకున్న రోజులను మనం చూస్తున్నామని.. అంతే కాకుండా మహిళలు హత్యలు,అరాచకాలకు గురవుతున్నారని.. తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులై పారిస్తున్న ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమని.. ఇవాళ అప్పుల కుప్పగా తెలంగాణ ను మార్చారని.. ఈ తెలంగాణను రక్షించుకోవడానికి మరొక ఉద్యమాన్ని ప్రారంభించడానికి వచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉపేందర్, లక్ష్మణ్, రమేశ్, గణేశ్, నరసింహ చారి, థాను నాయక్ కుటుంబీకులు పాల్గొన్నారు.



# ఘనంగా బోనాల పండుగ

**మోతె , విశాల భారతి :** ఆదివారం మోతె మండల కేంద్రం లో ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. గ్రామంలో చిన్న పెద్దలు డప్పు చప్పుళ్ళ తో కోళ్లు మేకలు పాల కాయలతో ఊరేగింపు గా ముత్యాలమ్మ అమ్మ వారికి నైవేద్యం పెట్టే మొక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మెట్టు అలివేల, నారాయణ రెడ్డి యం పి టి సి పగడాల విద్యావతి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ దోసపాటి రాములు, పాల సొసైటీ చైర్మన్ బొడ్డు నర్సయ్య, గ్రామస్థులు బోల్లం నారాయణ, దోసపాటీ రంగయ్య, గురిజాల ఎల్లయ్య, వెంకన్న, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ

## రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట , విశాల భారతి :** తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బోనాల పండుగ అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. గ్రామదేవతలను తమ ఇంటి ఆడపడుచుగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం తెలంగాణకే సొంతమన్నారు. బోనాల సమయంలో అమ్మవార్లు తమ పుట్టింటికి వస్తారని ప్రజలు విశ్వసిస్తారని చెప్పారు. సూర్యాపేటలో బోనాల జాతర సందర్భంగా తాళ్లగడ్డలో కొలువై ఉన్న ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి మంత్రి జగదీశ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ ఆశీస్సులతో పాటు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో తాళ్లగడ్డ నేడు బంగారు గడ్డగా మారిందన్నారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడంతో అభివృద్ధికి నోచుకోలేదని ఆరోపించారు. అభివృద్ధి, వ్యాపారరంగాల్లో సూర్యాపేట దూసుకుపోతున్నదని వెల్లడించారు. ప్రజలకు ఆయురారోగ్యాలతో పాటు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించి పాడి పంటలతో తులతూగేలా చల్లని ఆశీస్సులు అందజేయాలని అమ్మవారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి దీవించేలా అమ్మవారిని ప్రార్థించానని గుంటకండ్ల జగదీష్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మార్పిడి శ్రీనివాస్ గౌడ్,చిరివెళ్ల శభరి, బైరు వెంకన్న గౌడ్, రాపర్తి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా ఎమ్మెల్యే కిశోర్

**బీఆర్ఎస్‌కేవీ నాయకుడు సత్యనారాయణ గౌడ్**

**తుంగతుర్తి, విశాల భారతి:** కార్మికులకు కొండంత అండగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ నిలుస్తున్నారని బీఆర్ఎస్‌కార్మిక విభాగం నియోజకవర్గ బాధ్యుడు గౌడిచెర్ల సత్యనారాయణ గౌడ్ అన్నారు. తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన గోరంట్ల ఉప్పమ్మ అనే భవన నిర్మాణ కార్మికురాలు అనారోగ్యంతో ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి రూ. 3 లక్షలు అతిత్వరలో ఎమ్మెల్యే సహకారంతో అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్లక్ష్యానికి, నిరాదరణ గురైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి సంక్షేమం అనే అంశాలతో అభివృద్ధి పథంలో నడిపిస్తూ, కక్ష్యలు కార్పన్యాలతో తల్లడిల్లిన ఈ నేలను శాంతియుత వాతావరణానికి తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే కిశోర్ కుమార్ దేనన్నారు. ఈ నియోజకవర్గంలో పనిచేస్తున్న కార్మికులందరికీ అండగా ఉంటూ వారికి ఆర్థిక చేయూత ను అందిస్తూ ఎల్లవేళల సహాయ సహకారాలను అందిస్తున్నారన్నారు.

**బీఆర్ఎస్‌కేవీ గ్రామ నూతన కమిటీ**

నూతన గ్రామకార్మిక విభాగం అధ్యక్షునిగా గుడిపాటి సైదులు ఉపాధ్యక్షులుగా చింతకుంట్ల వెంకన్న కార్యదర్శిగా పాక వెంకన్న ఎన్నుకోవడం జరిగింది* . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, ఉపసర్పంచ్ పరమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లె పాక రాములు, యాకుబ్ బిఆర్ఎస్ కెవి మండల ఉపాధ్యక్షులు సోమేశ్,కుంభం మహేష్, గుడిపాటి వీరన్న, మట్టపల్లి కుమార్, పాలడుగు జలేందెర్ ,పోలేపాక రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల వారికి 'గృహలక్ష్మి' పథకం వర్తింపు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్‌నేత భవాని శంకర్**



**పినపాక, విశాల భారతి :** పినపాక నియోజకవర్గంలోని ప్రజలేవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గిరిజనులతోపాటు అర్హులైన ఎస్సీ బీసీ ఓసి అన్ని కులాల వారికి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేస్తుందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ తెలిపారు. ఆదివారం ఆయన బయ్యారం క్రాస్ రోడ్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఏజెన్సీలోని అన్ని కులాల వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయించాలని, శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకొని వెళ్లారని, ముఖ్యమంత్రి కెసిఆర్ స్పందించి అర్హులైన అన్ని కులాలలోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇండ్లు అందిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కొందరు ప్రజల్లో అయోమయం సృష్టిస్తున్నారని, వారి మాటలు ఎవరూ నమ్మొద్దని, అర్హులైన ప్రతినిరుపేదకు ఇంటి నిర్మాణం జరుగుతుందని భవాని శంకర్ తెలిపారు. గిరిజనేతరుల తరఫున ముఖ్యమంత్రికి సమస్యను తెలియజేసి పరిష్కరించినందుకు ఎమ్మెల్యే రేగా కాంతారావుకు భవాని శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



# అధ్యాపకులు బాధ్యతతో పని చేయాలి

**ధర్పల్లి, విశాల భారతి:** జూనియర్ కళాశాలలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు రెగ్యులర్ కావడంతో వారి బాధ్యత పెరిగిందని, వారి విధి నిర్వహణలో మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి రఘురాజ్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర ఖిలా జూనియర్ కళాశాలలో తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ నంబర్ 359 జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గాదే వెంకన్న కూడా హాజరయ్యారు. ఈ మేరకు జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ అధ్యాపకులు తమ వృత్తి నిబద్ధతతో పనిచేస్తూ ప్రభుత్వ కళాశాలను మరింత పటిష్టవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వెంకన్న మాట్లాడుతూ తమ ఆర్.జే.డి యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి అధ్యాపకునికి న్యాయం జరిగేలా కృషి చేయడం జరిగిందని అన్నారు. మిగిలిపోయిన ఒకేషనల్ కాంట్రాక్ట్ లెక్చరల రెగ్యులరైజేషన్ కోసం కూడా కృషి చేస్తున్నామని అన్నారు. ధర్పల్లి కళాశాల ప్రిన్సిపల్ రజియోద్దీన్, కామారెడ్డి ప్రిన్సిపల్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనాథ్ మాట్లాడుతూ.. వెంకన్న జిల్లా కమిటీని ప్రకటించారు. జిల్లా కమిటి అధ్యక్షులుగా ధర్పల్లి కళాశాలకు చెందిన మామిడి విట్టల్, ఉపాధ్యక్షులుగా కోటగిరి కళాశాల చెందిన డాక్టర్ రాము, మరో ఉపాధ్యక్షులుగా కళాశాలకు చెందిన ఎన్ .జాన్, ప్రధాన కార్యదర్శిగా జి .శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా గంగాధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా సాయికుమార్, కోశాధికారిగా పి. సంతోష్, సంయుక్త కార్యదర్శిగా ముత్తన్న, కార్యవర్గ సభ్యులుగా సాయికుమార్ సతీష్ కుమార్ , వెంకటేష్, బాలు, సాంకేతిక సలహాదారు గా బి. ప్రవీణ్ కుమార్ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం నర్సింలు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# కొత్త జంటను ఆశీర్వదించిన వేముల వీరేశం

**రామన్న పేట, విశాల భారతి :** ఉద్దీపన ఫౌండేషన్‌చైర్మన్, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం రామన్నపేట మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన కూనూరు వెంకటేశ కుమారుడు శివకుమార్ పెళ్లికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరేశంతో పాటు మండల నాయకులు బత్తుల కృష్ణ గౌడ్, గోదాసు పృథ్వీరాజ్, రచ్చ లక్ష్మణ్, డీసీఎంఎస్ మాజీ జిల్లా డైరెక్టర్ జెల్లా వెంకటేష్, ఎంపీటీసీ రెహాన్, కునూరు కృష్ణ గౌడ్, మోటే రమేష్, రచ్చ రమేష్, కోట సుధాకర్,వైద్యం సాయి,సాల్వేర్ ప్రవీణ్,బొంత మల్లేష్,నోముల ప్రవీణ్,వంగాల రాజు, గోదాసు శ్రీనివాస్, వీరమల్లు తదితరులు ఉన్నారు

# బీసీ బంధు, మైనార్టీ బంధు వెంటనే అమలు చేయాలి

**కాంగ్రెస్‌పట్టణాధ్యక్షుడు జిట్టా మల్లారెడ్డి**



**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** బీసీ బంధు, మైనార్టీ బంధు వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌పార్టీ భువనగిరి పట్టణాధ్యక్షుడు జిట్టా మల్లారెడ్డి డిమాండ్‌చేశారు. భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక 11వ వార్డు బొమ్మయిపల్లి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. దీనిపై ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు జిట్టా మల్లారెడ్డి మాట్లాడుతూ భువనగిరి లో అర్హులు అయినా వారికీ ముందు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తున్నానని బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి భువనగిరి ప్రజల పై భారం మోపుతున్నారన్నారు. రానున్న రోజులు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ని ఓడించి కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుస్తుంది అని దీమా వ్యక్తం చేశారు.



# ఉత్తమ అవార్డు అందుకున్న ఆవుల గీత

**చిట్యాల, విశాల భారతి:** దివ్యాంగ విద్యార్థులకి అందిస్తున్న సేవలకు గాను ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఆవుల గీత ను సాహితీ పుడమి వేదిక డా.సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డుతో సత్కరించింది. చిట్యాల భవిత విద్య కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకి ప్రత్యేక సేవలు అందిస్తూ ఎన్నో మార్పులు తీసుకొస్తున్న ఆవుల గీత సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందజేయడం జరిగిందని సాహితీ పుడమి వేదిక అధ్యక్షులు బాల్ రెడ్డి తెలిపారు. అవార్డు అందజేయడం పట్ల సంతోషంగా ఉందని మా సేవలను ప్రభుత్వం గుర్తించకపోయినా ఇలాంటి సంస్థలు గుర్తించి సత్కరించటం ఆనందంగా ఉందని సాహితి పుడమి వేదిక నిర్వాహకులకు ఆవుల గీత కృతజ్ఞతలు తెలిపారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

**చిట్యాల, విశాల భారతి:** వట్టిమర్తి గ్రామ ఉప సర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ సోదరుడు సాగర్ల సురేష్ స్వాతిల వివాహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన ఫౌండేషన్ వేముల వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నర్ర మోహన్ రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య కాటం వెంకటేశం బట్టు ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలీలు ఐక్యతతో సమస్యలను పరిష్కరించుకోవాలి

**సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్**

**మహబూబాబాద్/తొర్రూరు, విశాల భారతి :** ఐక్యతతోనే పద్మశాలీల సమస్యల పరిష్కారం సాధ్యమని పద్మశాలీ సంఘం జిల్లా కన్వీనర్ వన్నాల సాగర్ అన్నారు. హైదరాబాదులో జరిగిన పద్మశాలీల రాజకీయ శంఖారావం సభకు తొర్రూర్ పట్టణ కేంద్రం నుంచి పద్మశాలి ప్రతినిధులు తరలి వెళ్లారు. స్థానిక విశ్రాంతిభవనం ఎదుట శంఖారావం సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అన్ని రంగాల్లో ముందున్న పద్మశాలీలు రాజకీయ రంగంలో వెనుకంజలో ఉన్నారని, రానున్న రోజుల్లో ఐక్యతను చాటి రాజ్యాధికారం సాధించుకుందామని అన్నారు. బీసీ జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీకు చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లేదని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకొని చట్టసభలకు ప్రాతినిధ్యం కల్పించకుండా విస్మరిస్తున్నాయని అన్నారు. గ్రామాల్లో వార్డు సభ్యుడి నుంచి అసెంబ్లీ వరకు పద్మశాలీల ప్రాతినిధ్యం ఉండే విధంగా రానున్న రోజుల్లో క్రియాశీలకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. బడుగు వర్గాలు, పద్మశాలీలు మరింత అభివృద్ధి చెందాలంటే చట్టసభల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగ అమరేందర్,అంకం సురేష్, చందా రాజు, బుదారపు చంద్రమౌళి, మార్గం ఉపేందర్, గుండా ప్రభాకర్, కొండబత్తుల వీరయ్య, జిగిజెర్ల శ్రీను, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, బొమ్మ వెంకటేశ్వర్లు, ములక కృష్ణమూర్తి, కేసముద్రం నుండి మండల అధ్యక్షులు సామల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# నాతరీ స్వామికి టికెట్ రావాలని దర్గాలో పూజలు

**బెల్లంపల్లి, విశాలభారతి:** బెల్లంపల్లి నియోజకవర్గంలోని నాగపూర్ లో హజరత్ తాజుద్దీన్ బాబా దర్గాలో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న నాతరి స్వామికి టికెట్ రావాలని దర్గాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే దర్గలో చాదర్ సమర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనిఫ్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గంలో నాతరి స్వామి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బలపడిందని ఎంతగానో కృషి చేస్తున్నాడని, స్థానికంగా ఉంటూ ప్రతి పేదల కష్టంలో తన వంతు సాయం చేస్తున్నారని అన్నారు. ఆర్థికంగా వెనుకబడినటువంటి వారి వివాహాల్లో ఆర్థిక సహాయం అందిస్తూ కుల మత బేధాలు లేకుండా అందరితో కలుస్తు బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్నటువంటి స్థానిక నాయకుడు బెల్లంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నాతరీ స్వామికి ఎమ్మెల్యే టికెట్ వస్తే బెల్లంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, ఇస్మాయిల్, రఫీ, తదితరులు పాల్గొన్నారు.



# 'రేగా' ను భారీ మెజారిటీతో గెలిపించాలి

**జడ్పీటీసీ పోశం నరసింహారావు**

**మణుగూరు, విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఉడతానేని గుంపులో ఆది వారం జడ్పీటీసీ మెంబర్ ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. మణుగూరుమండలం ఉడతానిగుంపు గ్రామ సమావేశంలో మణుగూరు మండల జడ్పిటిసి సభ్యులు పోశం నరసింహారావు మాట్లాడుతూ పినపాక నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేసిన మన ఎమ్మెల్యే రేగా కాంతారావు అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో మన రాష్ట్రంలో తప్ప ఏ ఇతర రాష్ట్రాల్లో జరగట్లేదని అన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న మన ఎమ్మెల్యే కాంతారావు ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంభంపాటి శ్రీను, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్దెల తిరుమలరావు, ఉసికెల రమణ, సంతాపురి వెంకటేశ్వర్లు, కత్తుల మోహన్రావు, భాషపోగు వెంకటేశ్వర్లు, వేర్పుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కు గుణపాఠం తప్పదు

**ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొక్తల వెంకటయ్య**



**ఆమనగల్లు, విశాల భారతి :** బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ఎమ్మెల్యే టికెట్ల జాబితాలో తమకు ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమైన విషయమని ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మొక్తల వెంకటయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో సామాజికపరంగా అత్యధికం జనాభా ఉన్న ముదిరాజులను గుర్తించకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ పునరాలోచించుకొని సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముదిరాజుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ముదిరాజ్ సంఘము నాయకులు యాదయ్య, వెంకటయ్య, శ్రీను, మహేష్, రాజు, సాయికుమార్ పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీ సురేష్ షెట్కార్



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణాఖేడ్ నియోజికవర్గం నర్సాపూర్ తండాకు చెందిన మాజీ సర్పంచ్ మారుతీ నాయక్ మనవడి జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపి సురేష్ షెట్కార్ పాల్గొన్నారు. ఈ వేడుకలో తాహిర్ అలీ, జుకల్ సర్పంచ్ వినయ్ కుమార్, పెద్ద సాయిలు, అంజయ్య జుకల్, గోరక్ పటేక్, తదితతరులు పాల్గొన్నారు.

# రామయ్య కి నివాళులర్పించిన నల్లమోతు సిద్ధార్థ



**మిర్యాలగూడ, విశాల భారతి :** అడవిదేవులపల్లి మండలంలోని కొత్త నందికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కాటం రామయ్య (58) గతకొద్ది రోజుల నుంచి తీవ్ర అస్వస్థతకు గురై ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రి లో చనిపోయాడు. స్థానిక ప్రజాప్రతినిధు ల ద్వారా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనేత ఎన్. బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ కాటం రామయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. సిద్ధార్థ వెంట సర్పంచ్ బాలు నాయక్, మహేష్ గౌడ్ ఉన్నారు.

# ఘనంగా తీజ్ సంబరాలు





**ఆమనగల్లు, విశాల భారతి :** కడ్తాల్ మండలం పల్లెచెల్క తండాలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని నిర్వహించే తీజ్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తండాలో ఊరేగింపు నిర్వహించగా, గిరిజనులు సాంప్రదాయ దుస్తులతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్సవాలలో మాజీ జాతీయ ఓబిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, పాల్గొని ఆలయంలో పూజలు చేశారు. అనంతరం తీజ్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. సర్పంచ్ లోక్యా నాయక్, ఎంపీటీసీ అద్దాల రాములు, ఉప సర్పంచ్ సీతారాం నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప్లా నాయక్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, బాలరాజు, రాజు, నరేందర్, నర్సింహ, మాన్య, రమేష్, నాన్ సింగ్, మోతీలాల్, బానెందర్, గోవర్ధన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**శాలిగౌరారం, విశాలభారతి:** శాలిగౌరారం మండలం మాదారం గ్రామానికి చెందిన గంగాదరి వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడు. సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సాయంతో సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 15 వేలు చెక్కు శాంక్షన్ అయ్యింది. ఈ సందర్భంగా ఆదివారం మంజూరైన చెక్కును స్థానిక ఎంపీటీసీ నోముల జనార్ధన్ యాదవ్ చేతుల మీదుగా బాధితుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండల అధ్యక్షులు నోముల రవి యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బాషబోయిన అంజి తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ ఎన్రోల్మెంట్ చేసుకోవాలి

**బిజెపి ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి చుక్క గణేష్ ముదిరాజ్.**

**తార్నాక,విశాల భారతి:** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని బిజెపి ఓబీసీ మోర్చా నగర ప్రధాన కార్యదర్శి చుక్క గణేష్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు ఆదివారం తార్నాక డివిజన్ లాలపేటలో ఓటర్ ఎన్రోల్మెంట్ కేంద్రాల్లో 18 సంవత్సరాల నుండి యువతీ యువకులతో కలిసి వెళ్లి ఓటర్ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త ఓటర్ నమోదు తో పాటు ఓటరు జాబితాలో మార్పులు సవరణలకు అవకాశం కల్పించిందన్నారు. అంతేకాకుండా ఓటర్ ఎన్రోల్మెంట్ యాప్ డౌన్లోడ్ చేసుకొని ఎన్రోల్మెంట్ చేసుకోవచ్చని సూచించారు.



# మానవత్వం చాటుకున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**శాలిగౌరారం, విశాల భారతి:** శాలిగౌరారం మండలం పావురాలగూడెంకు చెందిన కడారి సందీప్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి నల్గొండ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి స్థానిక మండల నాయకులు తెలియజేయగా తక్షణ సాయం కింద రూ. 50 వేలు పంపించగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు . వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి కుటుంబాన్ని ఫోన్లో పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నల్గొండ టౌన్ అధ్యక్షుడు గుమ్మంలో మోహన్ రెడ్డి, నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్, శాలిగౌరారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి కొమరయ్య, ఆకారం సర్పంచ్ కందాల సమరం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోధుమల వెంకట రెడ్డి , కుంభం పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువతులు, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయంలో న్యాలపట్ల నరేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు కొండయ్య, శోభారాణి, లాలయ్య, పద్మ, మహమ్మద్ గౌసియా, కంబాలపల్లి బాలు, రోజా, నరసింహ, శైలజ, కో అప్షన్ సభ్యులు హాజీ పాషా, అండేకర్ రాజు, అశ్శు , ముతోజు మహేష్, వంశీ, బాలకృష్ణ, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీను, శివ, ప్రశాంత్, చింటూ, సాదిక్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, యువతులు తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

**ఆమనగల్లు, విశాల భారతి :** లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని, అజాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సూచించారు. నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సుంకిరెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సు కార్యక్రమంను ఆదివారం ఆమనగల్లులో ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి మాట్లాడుతూ సరైన అవగాహన లేకుండా వాహనాలు నడిపితే మనతో పాటు ఎదుట వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసినవారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని డ్రైవింగ్ లైసెన్స్ కోసం దరఖాస్తులను సమర్పించారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని యువతని ప్రోత్సహించేందుకు వారికి ఉచితంగా లెర్నింగ్ లైసెన్స్ లు ఇప్పిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు పెద్ద గ్రామ పంచాయతీలలో ఈ క్యాంపులని యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహిస్తారని తెలిపారు. ఆమనగల్లులో ఏర్పాటు చేసిన క్యాంపుకు మంచి స్పందన వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు మానయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, నాయకులు అలీం, రాజు, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టియు టిఎస్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ డివిజన్ పరిధిలో పిఆర్టియు ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధత.. ఉపయోగం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీ గుండు లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దేవి సింగ్, హనుమయ్య, కిషోర్, మహేష్ కుమార్, కిపాయత్ అలీ, పొమ్య నాయక్, రాష్ట్ర బాధ్యులు విఠల్ రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా, బాధ్యులు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. పరీక్షలో మొదటి మూడు స్థానాలు పొందిన అభ్యర్థులకు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ చేతుల మిదిగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన సంగప్ప



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో వివిధ రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ బాధితులను బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జనవాడే సంగప్ప పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కల్హేర్ మండలం రాపర్తి గ్రామానికి చెందిన పులకంటి సంతోష్ ను సంగప్ప పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదే గ్రామంలో ఇటీవల ఎద్దు చేసిన దాడిలో గాయపడ్డ ఎంపీటీసీ లచప్పను సంగప్ప పరామర్శించి త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు. సంగప్ప వెంట పార్టీ జిల్లా కార్యదర్శి నగేష్ యాదవ్, సీనియర్ నేతలు సాయిరాం, సతీష్, సంజు పాటిల్, పట్నం మాణిక్, కాశీ నాథ్, సాయి, శ్రీకాంత్ సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం

**ఉపాధ్యాయుల పైన జిల్లా విద్యాధికారికి కెవిపియస్ ఆధ్వర్యంలో ఫిర్యాదు**



**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కొందరు ఉపాధ్యాయులు, ఉద్యోగులు రాజకీయాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకుంటూ పాఠశాలలకు డుమ్మా కొడుతూ తిరుగుతున్నారని ఆదివారం జిల్లా విద్యాధికారికి కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు వాట్సప్ ద్వారా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్ చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ నిబంధనలను తుంగలతొక్కి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వం నుండి లక్షల జీతం తీసుకొని తమ వృత్తికి న్యాయం చేయాలేని ఉపాధ్యాయుల పైన వెంటనే చర్య తీసుకోవాలని కోరుచున్నామని అన్నారు. విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు, ఎవరైనా ప్రశ్నిస్తే రాజకీయాలు చేసుకుంటూ రాజకీయ నాయకుల అండదండలతో బెదిరింపులకు గురి చేస్తున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయించి ఉద్యోగాలకు రాజీనామాలు చేసి రాజకీయాలు చేయమనండి అని, వెంటనే నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలో తనిఖీలు చేయించాలని స్థానిక మండల విద్యాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరుచున్నాము అని అన్నారు. స్థానిక మండల విద్యాధికారులు ఈ విషయాల పైన ఎలాంటి స్పందన లేకుండా చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్న కొందరు ఉపాధ్యాయులు మండల విద్యాధికారులకు ముడుపులు ఇస్తున్నట్లు ఊహాగానాలు వస్తున్నాయి. వెంటనే నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ చేస్తున్న ఉపాధ్యాయుల పైన విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని రియల్ ఎస్టేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న ఉపాధ్యాయుల ఆస్తులపైన విచారణ చేపడతారని ఆశిస్తున్నాం. ఇప్పటినుండి ఏ ఉపాధ్యాయులైన పాఠశాలలు పోకుండా భూముల పేర్లతో అడవిలో డీలింగ్లలో రాజకీయ నాయకులలో కనిపిస్తే ఫోటోలు ఆధారంతో అధికారులకు పంపిస్తామని తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు. విషయాలని వెంటనే పరిష్కరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.



# బీజేపీలో చేరిన కొత్త రామచందర్

**ఉద్యమకారులకు బీఆర్ఎస్‌లో గుర్తింపు లేదని ఫైర్**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు కొత్త రామచందర్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బీజేపీ లో చేరారు. ఆయనకు బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్త రామచందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమకారులకు బీఆర్ఎస్‌లో గుర్తింపు లేదని, నిన్న గాక మొన్న వచ్చిన తెలంగాణ ద్రోహులకు పెద్దపీట వేయడం దుర్మార్గమని, తనలాంటి అనేకమంది ఉద్యమకారులు మదనపడుతూ బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారని తొందరలోనే వలిగొండ మండలంలోని ఉద్యమకారులందరూ టిఆర్ఎస్ కు రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులపై కేసులు పెట్టించి వెటకారం చేసిన ఉద్యమ ద్రోహులు నేడు టిఆర్ఎస్ పార్టీలో ముందు వరుసలో ఉండడం ఎమ్మెల్యే వారిని ప్రోత్సహించడం ఇది ఎంతవరకు సమంజసం చెప్పాలని టిఆర్ఎస్ నాయకులను డిమాండ్ చేశారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌లోని ఉద్యమకారులు బయటకు రావాలని బీఆర్ఎస్ లో న్యాయం జరగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గంలో ఈసారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు

**ఆమనగల్లు, విశాల భారతి :** ఆమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో ఆదివారం శ్రావణమాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువతులు, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. అనంతరం అమ్మవారి ఆలయంలో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయంలో న్యాలపట్ల నరేందర్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపాతి రజిత శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్ గౌడ్, వార్డు సభ్యులు కొండయ్య, శోభారాణి, లాలయ్య, పద్మ, మహమ్మద్ గౌసియా, కంబాలపల్లి బాలు, రోజా, నరసింహ, శైలజ, కో అప్షన్ సభ్యులు హాజీ పాషా, అండేకర్ రాజు, అశ్శు , ముతోజు మహేష్, వంశీ, బాలకృష్ణ, శ్రీశైలం, శ్రీకాంత్, శ్రీను, శివ, ప్రశాంత్, చింటూ, సాదిక్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, యువతులు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే భగత్

**హాలియా, విశాల భారతి:** అనుముల మండలం కోరివేణిగూడెం గ్రామానికి చెందిన ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయ్‌అంబటి నాగిరెడ్డి కుమారుడు హేమంత్ కుమార్, సింధూజ ల వివాహ వేడుకకి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కోరివేణి గూడెం సర్పంచ్ వెంకట్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన భిక్షమయ్యగౌడ్

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి :** నాగారం శివ సాయి గార్డెన్స్ లో, బొమ్మల రామారం మండల పార్టీ అధ్యక్షుడు పొన్నగాని వెంకటేష్ గౌడ్ సోదరుడి కుమార్తె వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ నూతన వధూవరులని ఆశీర్వదించారు. జడ్పీ చైర్మన్ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరాం రెడ్డి, బొమ్మలరామారం మండల బీఆర్ఎస్ లీడర్‌మల్లేశం, రామకృష్ణ కరుణాకర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంకు పదివేల విరాళం



**గణపురం, విశాల భారతి:** ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయానికి ఆదివారం గణపురానికి చెందిన అభివృద్ధిలో భాగంగా తమ వంతుగా శ్రీ అట్లూరి ఉదయలక్ష్మి జగన్మోహన్ రావు పదివేల రూపాయలు ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లిపై మార్చిన తమన్నా..!

మిల్కీ బ్యూటీ తమన్నా సక్సెస్ ఫుల్ గా 18 ఏళ్లు కెరీర్ పూర్తి చేసుకుంది. చాంద్ సా రోషన్ చెహ్రా అనే హిందీ సినిమాతో తెరంగేట్రం చేసిన తమన్నా శ్రీ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. అప్పటి నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని వాడుకుంటూ స్టార్ స్టేటస్ అందుకుంది. ముఖ్యంగా టాలీవుడ్ స్టార్ హీరోలందరితో నటించిన తమన్నా తెలుగుతో పాటుగా తమిళ భాషలో కూడా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. 18 ఏళ్లు కెరీర్ తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని చెబుతుంది తమన్నా. రీసెంట్ గా పాల్గొన్న ఇంటర్వ్యూలో తన సినీ కెరీర్ ఎంతో సంతోషకరంగా ఉందని అన్నది తమన్నా. రజినీకాంత్ తో జైలర్ సినిమాలో నువ్వు కావాలయ్యా పాట తమన్నాని తిరిగి ఫాం లోకి వచ్చేలా చేసింది. నేషనల్ లెవెల్ లో ఈ సాంగ్ సెన్సేషన సృష్టించింది. ఆ సినిమా హిట్ లో కూడా అది భాగమైంది. జైలర్ తో తమన్నా కెరీర్ జోష్ అందుకుంది. కెరీర్ గ్రాఫ్ పడిపోతుంది అనుకుంటున్న ప్రతిసారి తమన్నాకి ఇలాంటి ఛాన్స్ లే వస్తుంటాయి. జైలర్ తర్వాత తమన్నాకు మళ్లీ వరుస అవకాశాలు వస్తున్నాయని తెలుస్తుంది. వస్తున్న అవకాశాల వల్ల తమ మ్యారేజ్ ని కూడా వాయిదా వేసుకోవాలని అనుకుంటుందట అమ్మడు. బాలీవుడ్ యాక్టర్ విజయ్ వర్మతో తమన్నా ప్రేమలో పడిన విషయం తెలిసిందే. ఇద్దరు ఇప్పటికే ఈ విషయంపై ఓపెన్ అయ్యారు. తమన్నా ఎక్కడ ఉంటే విజయ్ వర్మ అక్కడ ఉంటున్నాడు. ఇద్దరు కలిసి ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రీసెంట్ ఇంటర్వ్యూలో తమన్నాకి పెళ్లెప్పుడు అన్న ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె తెలివైన ఆన్సర్ ఇచ్చింది. వివాహ వ్యవస్థ మీద తనకు పూర్తిగా నమ్మకం ఉందన్న తమన్నా ఒకానొక దశలో మ్యారేజ్ చేసుకోవాలని అనుకున్నా సరే ప్రస్తుతం మానసిక స్థితి అలా లేదని.. కెరీర్ చాలా బాగా సాగుతుంది కాబట్టి ప్రస్తుతం దీని మీదే దృష్టి పెడతానని.. పెళ్లి ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టం చేసింది తమన్నా. ఇంకా డిఫరెంట్ సినిమాలు చేయాలని.. షూటింగ్ స్పాటే తన సంతోషాన్ని ఇచ్చే ప్రాంతంగా భావిస్తున్నానని అన్నది తమన్నా. ప్రస్తుతం సీనియర్ హీరోల సరసన కూడా నటిస్తున్న తమన్నా దూకుడు చూస్తుంటే మరో 10 ఏళ్లు ఇదే ఫాం కొనసాగించేలా ఉందని చెప్పొచ్చు. ప్రస్తుతం తమిళంలో అరణ్మనై 4, హిందీలో వేద సినిమాలో నటిస్తుంది తమన్నా.




# సైమా'(SIIMA) కోసం ఎక్సయిటెడ్ గా ఎదురుచూస్తున్నాను

రానా దగ్గుబాటి

ప్రతిష్ఠాత్మక 'సైమా'(SIIMA సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) 2023 అవార్డ్స్ వేడుక సెప్టెంబరు 15, 16 తేదీల్లో దుబాయ్ లో అంగరంగవైభవంగా జరగనుంది. ఈ వేడుకలకు సంబంధించిన ప్రెస్ మీట్ హైదరాబాద్ లో గ్రాండ్ గా జరిగింది. హీరో రానా దగ్గుబాటి, హీరోయిన్స్ నిధి అగర్వాల్, మీనాక్షి చౌదరి, సైమా చైర్ పర్సన్ బృందా ప్రసాద్, శశాంక్ శ్రీవాస్తవ్ ఈ ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు. ప్రెస్ మీట్ లో హీరో రానా దగ్గుబాటి మాట్లాడుతూ.. దక్షణాది చిత్ర పరిశ్రమలన్నీ కలసి ఆనందంగా జరుపుకునే వేడుక సైమా. గత 11 ఏళ్ళుగా ఈ వేడుకల్లో భాగమౌతున్నప్పటికీ ఇప్పుడే మొదలుపెట్టిన ఉత్సాహం, ఆనందం వుంది. గ్లోబల్ ప్లాట్ ఫామ్ కి చేరుకోవడానికి సైమా గొప్ప వేదిక. ఈ వేడుకల్లో భాగం కావడం చాలా ఆనందంగా వుంది. అందరం దుబాయ్ లో కలుద్దాం'' అన్నారు. నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. సౌత్ లో పని చేయడం మొదలుపెట్టినప్పటి నుంచి సైమా తో అసోసియేషన్ వుంది. విష్ణు, బృందా గారికి థాంక్స్. ఈ వేడుకల్లో లెజండరీ నటీనటులతో కలసి వేదిక పంచుకోవడం గొప్ప ఆనందాన్ని ఇస్తుంది'' అన్నారు. సైమా చైర్ పర్సన్ బృందా ప్రసాద్ మాట్లాడుతూ.. సైమా వేడుక అన్ని చిత్ర పరిశ్రమలకు ఒక రీయూనియన్, హోమ్‌కమింగ్ లాంటిది. రానా గారి గురించి మాటల్లో చెప్పలేను. ఆయన లేకుండా సైమా వేడుకని ఊహించలేం. నిధి అగర్వాల్ ఇదివరకే వేడుకల్లో పాల్గొన్నారు. మీనాక్షికి స్వాగతం. సైమా వేడుకలకు కౌంట్ డౌన్ మొదలైయింది. రాబోయే రెండు వారాలు ఇంకా మరింత ఎక్సయిటెడ్ గా వుంటుంది. సెప్టెంబర్ 15, 16న దుబాయ్ లో కలుద్దాం'' అన్నారు.

# అడ్వాన్స్ బుకింగ్ లో జవాన్ రికార్డ్స్



బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'జవాన్'. సెప్టెంబర్ 7న ప్రపంచ వ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ రిలీజ్ అవుతోంది. భారీ ఎక్స్ పెక్టేషన్స్ ప్రేక్షకులను మెప్పించటానికి సిద్ధమైన ఈ మూవీ ట్రైలర్ రీసెంట్ గానే రిలీజైంది. దీంతో సినిమాపై ఉన్న అంచనాలు ఆకాశాన్నంటాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ 'జవాన్' అడ్వాన్స్ బుకింగ్స్ ను ఓపెన్ చేశారు. సినిమా కోసం ఎంత ఆతృతగా ఫ్యాన్స్, ఆడియెన్స్ ఎదురు చూస్తున్నారో అడ్వాన్స్ బుకింగ్స్ వస్తున్న రెస్పాన్స్ చూస్తేనే అర్థమవుతుంది. అడ్వాన్స్ బుకింగ్స్ విషయంలో 'జవాన్' సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుంటుంది. ఇలాంటి రికార్డ్స్ క్రియేట్ చేయటం ఓ హిస్టరీ అని ఎగ్జిబిటర్స్ మాట్లాడుకోవటం విశేషం. అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ చేసిన కొన్ని గంటల్లోనే టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. నేషనల్ వైడ్ ఉన్న ఎగ్జిబిటర్స్ లో ఇదే హాట్ టాపిక్ అయ్యింది. పి.వి.ఆర్ పిక్చర్స్ సీఈఓ, చీఫ్ బిజినెస్ ప్లానంగ్, స్ట్రాటజీ ఆఫ్ పివిఆర్ లిమిటెడ్, ఎంఏఐ ప్రెసిడెంట్ కమల్ గ్యాన్ చందాని మాట్లాడుతూ '''జవాన్' సినిమాకు వస్తోన్న రెస్పాన్స్ ఎంతో అద్భుతంగగా ఉంది. షారూఖ్ గత చిత్రం పఠాన్ అడ్వాన్స్ బుకింగ్స్ కంటే జవాన్ కు ఎక్కువ రెస్పాన్స్ వస్తోంది. చూస్తుంటే ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ ఖాయమని తెలుస్తోంది. కచ్చితంగా తొలి రోజు కలెక్షన్ పరంగా సినిమా హిస్టరీ క్రియేట్ చేయనుంది. నేను కచ్చితంగా లెక్కలు చెప్పలేకపోతున్నాను కానీ బాహుబలి, కెజియఫ్ చిత్రాల కంటే ఎక్కువ రెస్పాన్స్ ఉందని అర్థమవుతోంది.

# మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి యూఎస్ ప్రమోషనల్ టూర్




తన కొత్త సినిమా "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" కోసం అగ్రెసివ్ ప్రమోషన్స్ చేస్తున్నారు హీరో నవీన్ పోలిశెట్టి. రెండు తెలుగు రాష్ట్రాల్లోని మెయిన్ సిటీస్ అన్నింటికి వెళ్లి ప్రమోషన్ టూర్ చేశారు నవీన్ పోలిశెట్టి. తిరుపతి, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, విజయవాడ, విశాఖ, కాకినాడ, రాజమండ్రి, కరీంనగర్, వరంగల్ వంటి నగరాల్లో ప్రేక్షకుల దగ్గరకు వెళ్లి వాళ్లతో ఇంటరాక్ట్ అయ్యారు. మాటలు, పాటలతో, సినిమా విశేషాలతో ఆడియెన్స్ కు "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" సినిమాపై ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు ఇలాంటి ప్రమోషనల్ టూర్ కోసం ప్రస్తుతం అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు నవీన్ పోలిశెట్టి. అమెరికాలోని డల్లాస్ లో ఈ నెల 6వ తేదీన "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" సినిమా ప్రీమియర్స్ జరగనున్నాయి. ఈ సినిమా యూఎస్ బుకింగ్స్ ఇప్పటికే ఓపెన్ అయ్యాయి. డల్లాస్ లో "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" ప్రీమియర్ షోను ఆడియెన్స్ తో కలిసి చూడబోతున్నారు నవీన్ పోలిశెట్టి. ఆ తర్వాత చికాగో, వర్జీనియా, న్యూ జెర్సీ, సియాటెల్, బే ఏరియా, అట్లాంట తదితర రాష్ట్రాల్లో నవీన్ పోలిశెట్టి పర్యటిస్తారు. నవీన్ పోలిశెట్టి, అనుష్క శెట్టి జంటగా నటించిన "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి" చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై దర్శకుడు పి.మహేశ్ బాబు రూపొందించారు. ఈ నెల 7న తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి గ్రాండ్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ప్రత్యాంగిర సినిమాస్ యూఎస్ లో ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది.

# సెప్టెంబర్ 15న 'చంద్రముఖి 2'



రాజాధిరాజ.. రాజ గంభీర.. రాజ మార్తాండ.. రాజ కుల తిలక అంటూ వేట్టయ రాజా వేంచేయనున్నారు. 17 సంవత్సరాల క్రితం చంద్రముఖి తన బందీగా ఉంటున్న గది తలుపులు తెరుచుకుని వేట్టయ రాజాపై పగ తీర్చుకోవటానికి ప్రయత్నించి విఫలమైంది. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు తన పగ తీర్చుకోవటానికి వచ్చేస్తోంది. అదెప్పుడు.. ఎక్కడ.. ఎలా అనేది తెలుసుకోవాలంటే సెప్టెంబర్ 15 వరకు ఆగాల్సిందేనంటున్నారు మేకర్స్. రాఘవ లారెన్స్ హీరోగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ మూవీ 'చంద్రముఖి 2'. అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన ఈ చిత్రాన్ని సీనియర్ డైరెక్టర్ పి.వాసు తెరకెక్కించారు. వినాయక చవితి సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో సెప్టెంబర్ 15న ఈ సినిమా విడుదలవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో 'చంద్రముఖి 2' చిత్రాన్ని రాధాకృష్ణ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వెంకట్ ఉప్పుటూరి, వెంకట రత్నం శాఖమూరి రిలీజ్ చేస్తున్నారు. ఆదివారం చిత్ర యూనిట్ 'చంద్రముఖి 2' ట్రైలర్ విడుదల చేసింది. ట్రైలర్‌లో రాఘవ లారెన్స్ రెండు షేడ్స్‌లో మెప్పిస్తున్నారు. ఒకటి స్టైలిష్ లుక్ కాగా.. మరోటి వేట్టయా రాజా లుక్. ఇక చంద్రముఖి పాత్రలో కంగనా రనౌత్ ఒదిగిపోయింది. ఇక బసవయ్య పాత్రలో స్టార్ కమెడియన్ వడివేలు తనదైన కామెడీతో మెప్పించబోతున్నారు.

# ఖుషి రెండో రోజుకు రూ.51 కోట్ల గ్రాస్



టాలీవుడ్ లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ ఖుషి కలెక్షన్స్ జోరు కొనసాగుతోంది. విజయ్ దేవరకొండ, సమంత జంటగా నటించిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందు కొచ్చింది. లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా అందరినీ ఆకట్టుకున్న ఖుషి వసూళ్ల వర్షం కురిపిస్తోంది. తొలి రోజు ప్రపంచ వ్యాప్తంగా 30.1 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించిన ఈ సినిమా రెండో రోజుకు 51 కోట్ల రూపాయలు ఆర్జించింది. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని సెంటర్స్ లో మంచి కలెక్షన్స్ దక్కుతున్నాయి. నైజాం ఏరియాలో రెండో రోజున ఖుషి 3.3 కోట్ల రూపాయల వసూళ్లు అందుకుంది. ఖుషికి పెరుగుతున్న బుకింగ్స్ మూడో రోజైన సండే కూడా ఇదే జోరు కొనసాగుతుందని సూచిస్తున్నాయి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మాణంలో దర్శకుడు శివ నిర్వాణ రూపొందించిన ఖుషి మూవీ సూపర్ హిట్ టాక్ తో ప్రదర్శితమవుతోంది. క్లీన్ లవ్, ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కిన ఖుషికి అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ఆదరణ లభిస్తోంది. మరోవైపు యూఎస్ బాక్సాఫీస్ వద్ద ఖుషి జోరు కనిపిస్తోంది. రెండో రోజునే ఈ సినిమా యూఎస్ బాక్సాఫీస్ వద్ద వన్ మిలియన్ డాలర్స్ ఫీట్ సాధించింది. కలెక్షన్స్ చూస్తుంటే మరికొద్ది రోజుల పాటు ఖుషి జోరు కొనసాగేలా ఉంది.

**యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆశీస్సులు తీసుకున్న "ఖుషి" మూవీ టీమ్**

టాలీవుడ్ రీసెంట్ సూపర్ హిట్ ఖుషి మూవీ టీమ్ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని ఈ ఉదయం దర్శించుకున్నారు. ఖుషి సినిమా ఘన విజయం సాధించిన నేపథ్యంలో స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. హీరో విజయ్ దేవరకొండ, ఆయన పేరెంట్స్, తమ్ముడు ఆనంద్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవి శంకర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ఈ ఏడాది మా ఫ్యామిలీకి చాలా కలిసొచ్చింది. మా బ్రదర్ బేబీ మూవీ, నేను నటించిన ఖుషి రెండు సక్సెస్ అయ్యాయి. అందుకు దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకునేందుకు మా కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్నాను. మా మైత్రీ సంస్థకు కూడా ఈ ఏడాది కలిసొచ్చింది. వాళ్ల రెండు సినిమాలకు నేషనల్ అవార్డ్స్ వచ్చాయి. అలాగే ఇప్పుడు ఖుషి హిట్ అయ్యింది. మాలాగే ప్రతి ఒక్కరూ హ్యాపీగా ఉండాలని దేవుడిని కోరుకున్నా. అని చెప్పారు.



# రాశీ మరో లెవల్లో..

ఊహలు గుసగుసలాడే చిత్రంతో ఎంట్రీ ఇచ్చిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత గోపిచంద్‌తో చేసిన జిల్ తో అభిమానుల మనసు దోచుకుంది. రీసెంట్ గా థాంక్యూలో కనిపించి మెప్పించలేకపోయింది. అయితే ఈ ముద్దుగుమ్మ ఎప్పియరెన్స్ విషయానికొస్తే.. కెరీర్ ప్రారంభంలో క్యూట్ గా బొద్దుగా ఉండే ముద్దుగుమ్మ రోజు రోజు నాజూకుగా ఫిట్ గా తయారవుతూ... అందాన్ని పెంచుకుంటోంది. తాజాగా అదిరిపోయే ఫొటోషూట్ చేసింది. ప్రస్తుతం ఆ పిక్స్ తెగ వైరల్ అవుతున్నాయి. రీసెంట్ గా ఈ ముద్దుగుమ్మ.. హిందీలో రాజ్ అండ్ డీకేలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ లో నటించింది. ఇది సిరీస్ పర్వాలేదనిపించింది. కానీ రాశీకి మాత్రం పెద్దగా పేరు తీసుకురాలేదు. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఈ ముద్దుగుమ్మ తరచుగా బికినీ హాట్ ఫొటోషూట్స్ పోస్ట్ చేస్తూ కవ్వించేందుకు ప్రయత్నిస్తుంటుంది. అవి సోషల్ మీడియాలో బాగానే ట్రెండ్ అవుతూ కుర్రాళ్లను బాగా ఆకట్టుకుంటాయి. అలా తన ఫ్యాషన్ స్టైల్ ను మార్చేసిన ఈ బ్యూటీ.. అదిరిపోయే మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో కనిపిస్తోంది. వీలైనంత ఎక్కువగా అందాల ప్రదర్శనకే ప్రాధాన్యత ఇస్తూ గ్లామర్ ట్రీట్ లో హద్దులు చెరిపేస్తోంది. తాజాగా.. గ్లోబల్ స్పా మ్యాగ్జైన్ కు ఫొటోషూట్ చేసింది. ఇందులో అమె తన స్టన్నింగ్ లుక్స్ తో చూపుతిప్పకోనివ్వకుండా చేసింది. రెడ్ కలర్ డిజైన్డ్ లెహంగాలో ట్రెడిషనల్ గా కనిపిస్తూనే.. ఎద అందాలతో ఓపెన్ షో చేసింది. మంచి జ్యూవెలరీ కూడా ధరించింది. ఆమె చూపులు ఎంతో అందంగా కనిపించాయి. హెయిల్ స్టైల్ కూడా బాగుంది. సూట బుల్ నెయిల్ పాలిష్ కూడా వేసుకుంది. ఒక్కో ఫొటోలో ఒక్కోలా పోజులిస్తూ మెస్మరైజ్ చేసింది. మొత్తం ఆమె ఫ్యాషన్ మేకోవర్ కు అభిమానులు ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ.. యోధా, అరన్ మనై 4, మేథావి చిత్రాల్లో నటిస్తోంది. మరిన్ని చిత్రాలు చర్చలు దశలో ఉన్నట్లు తెలిసింది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.